# దళితులకు విద్యుత్ బిల్లుల షాక్

## - బిల్లులు కట్టలేమంటున్న దళితులు - కట్టాల్సిందే అంటున్న విద్యుత్‌శాఖ

పాయకరావుపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త

దళితులపై విద్యుత్‌శాఖ అధికారులు అధికసంఖ్యలో బిల్లుల మోత మోగించారు. అధికారులు ఇచ్చిన బిల్లులకు దళితులు విద్యుత్ షాక్‌తో బిల్లులు కట్టలేమని చేతులెత్తేస్తున్నారు. విద్యుత్ బిల్లుత్ తమ తప్పిదాలు ఏమైనా ఉంటే సరిదిద్దుతామని లేకపోతే ఎన్నివేలు వచ్చినా బిల్లుకట్టాల్సిందేనని అధికారులు తేల్చిచెప్పేస్తున్నారు. దీంతో వేలసంఖ్యలో వచ్చిన బిల్లులు కట్టలేని దళితులు బిక్కమొఖాలు వేస్తున్నారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లే తమకు వేలసంఖ్యలో బిల్లులు వచ్చాయని అధికారుల తీరుపై మండిపడుతున్నారు. వివరాలలోనికి వెళితే 2019లో అధికారంలోనికి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దళితులకు 200 యూనిట్లు వరకూ విద్యుత్ సబ్సిడీ ఇస్తున్నట్టు ప్రకటించింది. అంతకు ముందు టిడిపి ప్రభుత్వం 2014లో కేవలం 100 యూనిట్లు మాత్రమే దళితులకు సబ్సిడీ ఇచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత సబ్సిడీ 200 యూనిట్లు వరకూ పెంచింది. ప్రభుత్వం నిభందనల ప్రకారం 200 యూనిట్లు లోపు విద్యుత్ సరఫరా వినియోగించుకున్న పేదలకు మాత్రమే సబ్సిడీ వర్తిస్తుంది. 200 యూనిట్లు దాటి కరెంట్ వినియోగించుకున్న వారికి సబ్సిడీ ఉండదు సరికదా కాల్చిన కరెంటు అంతటికీ బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. అలా కొంతమంది దళితులకు కరెంటు బిల్లులు అధికంగా వచ్చినట్లు తెలిసింది. వాస్తవానికి కరెంటు బిల్లు కట్టకపోతే కేవలం నెల రోజుల్లో మాత్రమే గడువు ఇచ్చి అధికారులు విద్యుత్ కనెక్షన్ తీసేస్తారు. ఇవి పైఅధికారుల నుంచి వచ్చిన ఆదేశాలు అయితే దళితుల విషయంలో 200 యూనిట్లు దాటితే మొత్తం బిల్లువేసిన వారికి బిల్లుకట్టకపోతే నిబంధనల ప్రకారం కనెక్షన్ తొలగించాలి. అలా కనెక్షన్ తొలగించేందుకుఅధికారులు ముందుకు వస్తే ఏనెల బిల్లు ఆనెల క్లియర్ అయ్యేది. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒకేసారి మూడున్నర సంవత్సరాల బిల్లు కట్టమని దళితులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. లేకపోతే విద్యుత్ కనెక్షన్ తీసేస్తామని అంటున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది భయపడి బిల్లులు కడుతుండగా మరికొంతమంది ఆర్థికస్తోమతు లేక బిల్లులు చెల్లించలేకపోతున్నారు. అదేవిధంగా ఆధార్‌కార్డు ఫోన్‌లింక్‌లేని కొంతమంది దళితులకు విద్యుత్ సబ్సిడీ ఇవ్వకుండా యధావిధిగా బిల్లులు వేసేస్తున్నారు. ఎందుకు విద్యుత్ సబ్సిడీ రాలేదనే విషయం ఎప్పుడూ విద్యుత్‌శాఖ అధికారులు దళితులకు చెప్పలేదు. దీంతో అధికారుల నిర్లక్ష్యానికి దళితులు బలైపోయారు. ఈ బిల్లులు కూడా కట్టమని అధికారులు ఎప్పుడూ అడగలేదు. వీరికి కూడా మూడున్నర సంవత్సరాలు బిల్లు ఒకేసారి కట్టమని అధికారులు ఆదేశాలు జారీచేశారు. బిల్లులు చెల్లించకపోతే కనెక్షన్ తొలగించమని జిల్లాస్థాయి అధికారులనుంచి ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్తర్వులు జారీచేశారు. దళితుల్లో సబ్సిడీమీటర్ ఉన్న వ్యక్తి చనిపోతే ఆమీటర్‌మీద ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పోతుందని ఒకవేళ సబ్సిడీ కావాలంటే చనిపోయిన వ్యక్తికి సంభందించిన డెత్ సర్టిఫికెట్

తమకు అందిస్తే ఆకుటుంభంలో ఉన్న వేరేవ్యక్తికి సబ్సిడీ ఉండేవిధంగా చేస్తామని విద్యుత్‌శాఖ ఏఈ అన్నారు. మృతిచెందిన చాలామంది దళితులు డెత్‌సర్టిపికేట్ సమర్పించకపోవడం వల్ల వారికి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రద్దు అయ్యిందని అలాకూడా చాలామందికి బిల్లులు ఎక్కువగా వచ్చాయని అన్నారు. ఒక్కొక్క దళితుడి ఇంటికి 10వేల నుంచి 36వేల వరకూ బిల్లుకట్టమని పాతబకాయిలు కలుపుతూ విద్యుత్ బిల్లులు వచ్చాయి. దీంతో వీరంతా ఒకేసారి బిల్లుకట్టలేక అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ విద్యుత్‌శాఖ అదికారులను నిలదీస్తున్నారు. బిల్లులు ఎక్కువగా రావడం వల్ల ప్రభుత్వం ఇచ్చే పథకాలు కూడా రద్దు చేస్తున్నారని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీరాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అండగా నిలిచి అక్రమ విద్యుత్ బిల్లులకు వ్యతిరేకంగా దళితులతో కలసి పాయకరావుపేటలో ర్యాలీ నిర్వహించి విద్యుత్‌శాఖ ఏఈకి వినతిపత్రం అందిస్తూ బిల్లులు చెల్లించమని దళితుల ఇళ్ళకు వస్తే మర్యాదగా ఉండదని వార్నింగ్ ఇచ్చివెళ్లారు.

### విద్యుత్‌శాఖ సుబ్రహ్మణ్యం వివరణ

విద్యుత్‌శాఖ ఇంచార్జి ఏఈసుబ్రహ్మణ్యంను వివరణ కోరగా కొంతమంది 200 యూనిట్లు దాటిన వారు నిబంధనల ప్రకారం అటువంటి వారికి సబ్సిడీ వర్తించదని మొత్తం విద్యుత్‌బిల్లు చెల్లించాలని వారు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం వల్ల బకాయిలు పెరిగిపోయాయన్నారు. అటువంటివారు ఖచ్చితంగా బిల్లులు చెల్లించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్ బిల్లుల్లో ఏమైనా పొరపాట్లు జరిగితే వాటిని సరిదిద్దుతామన్నారు.

# ముక్కోటి ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

## 70వేల మంది భక్తులకు సదుపాయాలు - 100, 300, 500 ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు - తెల్లవారుజామున 4.30 నుంచి ఉదయం 10 గంటల వరకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలితో ఇవో సమీక్ష

సింహచలం ప్రభాతవార్త



నూతన సంవత్సరం జనవరి 2న సింహచలం శ్రీ వరహాలక్ష్మినృసింహస్వామి ఆలయంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని అత్యంత వైభవంగా నిర్వమ్మంచేందుకు ఆలయ వర్గాలు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాయి. ఈ ఉత్సవాన్ని భక్తులంతా వైకుంఠ ఏకాదశి గా కూడా పిలవడం జరుగుతుంది ఉత్తర ద్వారంలో కోలువున్న సింహద్రినాధుని దర్శించు కుంటే భక్తుల సర్వపాపాలు హరించకపోయి, వారి కుటుంబాలు సుఖసంతోషాలు భోగభాగ్యాలతో కలకాలం చల్లగా ఉంటారన్నది అప్పన్న భక్తకోటి ప్రగాఢ విశ్వాసం అంతేకాకుండాముక్కోటి దేవతామూర్తులును దర్శించుకున్నంత పుణ్యఫలం కలుగుతుంది అన్నది బక్తుల నమ్మకం.ఈ ఉత్సవానికి సంబంధించి ఆలయ ఇఓ త్రినాద్‌రావు గురువారం ఉతయం ఆలయ ఆస్థాన కల్యాణ మండపంలో వివిధ విభాగాల అధికారులు, ధర్మకర్తలమండలి సభ్యులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ముక్కోటి ఏకాదశి పర్వదినానికి సంబంధించి ఆలయ అధికారులు చేస్తున్న ఏర్పాట్లును ఇవో సమీక్షించారు. వివిధ విభాగాల అధికారులతో మాటా ్లడారు.సమిష్టిగా సమన్వయంగా ఉత్సవాన్ని విజయవంతం చేద్దామని ఇఓ పిలుపునిచ్చారు. ఇందుకు ధర్మకర్తలమండలి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. ఆరోజు ఉదయం తెల్లవారుజామున ఓంటిగంటకు సుప్రభాతసేవ తోముక్కోటి పర్వదినం ప్రారంభం కానుందని ప్రధాన అర్చకులు గోడవర్తి. శ్రీనివాసరావు తెలిపారు.తర్వాత ఆరాధన నిర్వహించి తెల్లవారుజామున 3.30 గంటలకు వయ్యారి నడకలతో అయ్యవారిసేవ ఘనంగా జరుపుతామన్నారు. 4.15నుంచి నాలుగున్నర వరకు ప్రధాన ఆలయం ఉత్తరద్వారంలో స్వామిని ఆశీస్సులు చేస్తారని చెప్పారు. ఆలయ అనువంశిక ధర్మకర్త, దర్మకర్తల మండలి సభ్యులు ,ఇతర ప్రముఖుల దర్శనం అనంతరం 5 గంటలకు స్వామిని ఉత్తర రాజగోపురంలో ఆసీనులను చేసి క్యూలైన్లులో ఉన్న భక్తులకు స్వామి దర్శనం కల్పించడం జరుగుతుందని అని చెప్పారు.

### 70,000 మంది భక్తులకు ఏర్పాట్లు

ముక్కోటి ఏకాదశి పర్వదినము పురస్కరించుకోని సుమారు 70000 మంది భక్తులకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఇవో వివిధ విభాగాల అధికారలను కోరారు.100, 300, 500 టికెట్లు పై భక్తులు స్వామిని దర్శించుకోవచ్చు అన్నారు. సర్వ దర్శనంకు భారీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ముక్కోటి సందర్భంగా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామని, సిసిటివీలు, సిసి కెమెరాలు ద్వారా ఉత్సవాన్ని పర్యవేక్షించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆరోజు ప్రోటోకల్ ప్రముఖులు ,విఐపిలకు మాత్రమే గర్భాలయం దర్శనం ఉంటుందన్నారు. ఇతర భక్తులుకు నీలాద్రి గుమ్మం నుంచి స్వామి దర్శనాలు కల్పిస్తారన్నారు. భక్తులకు నీగసదుపాయం కల్పించేందుకు పందిర్లు ,శామియానాలు ఏర్పాట్లు చేస్తున్నమని ,వివిధ ప్రాంతాల్లో విద్యుత్ దీపాలంకరణ ఘనంగా పూర్తి చేస్తున్నమన్నారు.భక్తులకు మంచినీటి సరఫరా, ముఖ్య అతిదులు దర్శనాలు ,పాదాలమ్మ గుడి వద్ద భక్తులకు పోంగలి, పులుసు ప్రసాదం ఉచితముగా అందజేస్తామన్నారు.ఉత్తర రాజగోపురం ద్వారానే భక్తులు స్వామిని దర్శించుకోవాలని ,కోవిడ్ నిబంధనలు విధిగా పాటించాలని అని ఇఓ చెప్పారు. ఉత్సవమువిజయవంతం చేసేందుకు వివిధ ఆలయాల నుంచి ప్రత్యకంగా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. డిప్యూటేషన్ పై 40 నుంచి 50మంది అధికారలను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామన్నారు. వీరితో పాటు ఉద్యోగులు,గార్డులకు ప్రత్యేక విదులు కేటాయిస్తామన్నారు. సేవా వాలంటీర్స్‌ను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. పారిశుద్యం సమస్య లేకుండా జివిఎంసి అధికారల సహకారం అందించాలని కోరారు. 70,000 మంది భక్తులకు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఇఓ కోరారు. ట్రిఫిక్ సమస్య లేకుండా కోండమీద ట్రిఫిక్ విభాగం సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. జివిఎంసి ,వైద్య ఆరోగ్యశాఖ,అధికారలు ,ఏపి ఈపిడిసిఎల్ ,ఫైర్‌సర్వీసు, ఆర్టిసి, ప్రోహిబిషన్ నుండి ఎక్సైజ్ ,108 విభాగాల అధికారలు తమ సేవలు అందించాలని ఆయా విభాగాల అధికారలును ఇఓ కోరారు.సమావేశంలో ధర్మకర్తలమండలి సభ్యులు గంట్ల.శ్రీనుబాబు మాట్లాడుతూ వైకుంఠ ఏకాధశి సందర్భంగా వచ్చే భక్తులు కు ఆలయ అధికారులు చేస్తున్న ఏర్పాట్లు బాగున్నాయని, ఐతే ఉదయం 11గంటల వరకు స్వామి దర్శనం కల్పిస్తే బాగుంటుం దని ఆయన కోరారు. గతంలో మాదిరిగా ఉదయము 10వరకు మాత్రమే స్వామి దర్శనం కల్పించడం జరుగుతుందని ప్రధాన అర్చకులు గోడవర్తి .శ్రీనివాసాచార్యులు స్పష్టం చేశారు. ఉదయము 10 తరువాత స్వామి తిరువీధి ఉత్సవము ఘనముగా నిర్వహించనున్నట్లు చెప్పారు. మద్యాహ్నం 2నుంచి4 వరకు మహోనివేదన ఉంటుందని భక్తులకు స్వామి దర్శనాలు అభించవన్నారు. సాయంత్రం 7వరకు మాత్రమే స్వామి దర్శనాలు లభిస్తాయని తరువాత ఆరాధన జరుగుతుందన్నారు. ఆరోజు అన్ని ఆర్జిత సేవలు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఇఓ ధర్మకర్తలమండలి సభ్యులు ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవ రూట్ మ్యాప్ ను ఆవిష్కరించారు. ఈ ఈ శ్రీనివాసారాజు, ఏఈఓలు దర్మకర్తమండలి సభ్యులు గంట్ల. శ్రీనుబాబు, దినేష్‌రాజ్, దోడ్డి. రమణ, సంపంగి శ్రీనివాసారావు, పాత్రుడు పాల్గోన్నారు.

# పాడేరు సబ్‌కలెక్టర్ అభిషేక్ ఆకస్మిక పర్యటన

## ఎన్‌హెచ్ 516ఇ రోడ్డు నిర్మాణతీరు, రామరాజుపాలెం పాఠశాల తనిఖీ

కొయ్యూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పాడేరుసబ్‌కలెక్టర్ అభిషేక్ గురువారం మండలంలోని భీమవరం, వలసంపేట, రామరాజు పాలెం గ్రామాల్లో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సంధర్భంగా మండలంలోని ఈ గ్రామాల మీదుగా నిర్మాణంసాగుతున్న ఎన్‌హెచ్ 516ఇ రోడ్డునిర్మాణపనులను తనిఖీచేసారు. నిర్మాణంలో నాణ్యతాలోపం ఉండకూడదని సూచించారు. ఈ రోడ్డునిర్మాణంవలన భూములు కోల్పోతున్న రైతుల వివరాలను సేకరించి, వారికి ప్రభుత్వం ద్వారా అందే నష్టపరిహార విషయమై చర్చించారు. అటుపై రామరాజుపాలెం ప్రాధమికపాఠశాలను తనిఖీచేసి విద్యార్థులను పలుప్రశ్నలు అడిగి, వారికి అందుతున్న విద్యాబోధనతీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీతహశీల్దార్ సీతారామ్, ఆర్ఐ బంటు బాలరాజు, మండలసర్వేయర్ సత్యనారాయణ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగు దిశల్లో ఈ సారైనా దశ తిరిగేనా

7వపేజీ తరువాయి

చిక్కుల్లో ఇరుక్కోవడంతో గత ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభకు టీడీపీ అభ్యర్థిగా ఓటమి పాలై వైసీపీలోకి చేరిన ఆడారి ఆనంద్‌ను సమన్వయకర్తగా నియమించారు. మూడుసార్లు టీడీపీ తరపున గెలిచిన పిజివిఆర్ నాయుడు (గణబాబు)కు అదే సామాజిక వర్గానికి చెందిన ఆనంద్ గట్టి పోటీ ఇవ్వడానికి నియోజకవర్గంలో చురుకుగా తిరుగుతున్నారు. డెయిరీ చైర్మన్‌గా ఆనంద్ తండ్రి తులసీనావుకు తమ సమాజిక వర్గంలో ఉన్న పట్టు తనకు కలిసి వస్తుందని ఆనంద్ ధీమాగా ఉన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ పట్టిష్టత వైపు దృష్టి సారించారు. ఇంట గెలవలేక దక్షిణంలో సతమతం దక్షిణం నుంచి టీడీపీ తరపున గెలిచి వైసీపీ కండువా వేసుకున్న వాసుపల్లి గణేష్‌కుమార్ ఈసారి వైసీపీ టికెట్ ఆశిస్తున్నారు వైసీపీ నుంచి కూడా గణేష్ కంటే బలమైన అభ్యర్థి కనిపించనప్పటికీ ఆయన అభ్యార్థిత్వాన్ని ఎక్కువమంది కార్పొరేటర్లు వ్యతిరేకిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించనున్న కార్పొరేటర్లు మద్దతు లేకపోవడం దక్షిణంలో గణేష్ కుమార్‌కు ప్రతికూలాంశం. గత ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయిన దివంగత నేత ద్రోణంరాజు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఈ టికెట్ ఆశిస్తున్నారు. అంతర్గత సర్వేల్లో వెలుగు చూస్తున్న లోటు పాట్లు సరిచేసుకుంటూ ఈదఫా ఎలాగైనా విశాఖ నగరంలోని అన్ని నియోజకవర్గాలు కైవసం చేసుకోవాని వైసీపీ క్షేత్ర స్థాయిలో వ్యూహాలు రచించుకుంటూ ముందుకు వెళ్తోంది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

7వపేజీ తరువాయి

మారిందని తెలిపారుఏ. ఈ వాయుగుండం పశ్చిమ నైరుతి దిశగా కదులుతూ శ్రీలంక మీదుగా కొమిరిన్ ప్రాంతం వైపు పయనించే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. రాబోయే మూడు రోజుల్లో తమళనాడులోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ఈ ద్రోణి ప్రభావం నామమాత్రంగా ఉంటుందని వెల్లడించింది. ఈనెల 24 నుంచి దక్షిణ కోస్తాంధ్ర రాయలసీమలలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు చెప్పారు. ఈశాన్య గాలుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో చలి ప్రభావం పెరుగుతుందని రాష్ట్ర మంతటా దట్టమైన పొగమంచు అలుముకుంటుందని వివరించారు.

# 14వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు

7వపేజీ తరువాయి

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కుల మతాలకు, రాజకీయలకు అతీతంగా నిష్పక్షపాతంగా అందాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నారని అన్నారు. సంక్షేమ ఫలాలు గడప గడపకు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారుల వద్ద నుంచి ప్రజా ప్రతినిధులు నేరుగా అడిగి తెలుసుకునేందుకు వారి సమస్యలను వినతుల రూపంలో తీసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, కిరణ్‌రాజు, డైరెక్టర్స్ రాయుడు శ్రీను, దిడ్డి రమేష్, ప్రవీణ్, కె సుశీల, లంక భాస్కర్ బల్ల శ్రీను, కె వి బాబా, షేక్ బాబ్జి చిన్న, శేషు, ఆదిరెడ్డి అప్పారావు, సమ్మెట్ల వెంకటేష్ అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యలమంచిలి నియోజకవర్గంలో ప్రజాప్రతినిధుల సమావేశం

7వపేజీ తరువాయి

ఇంచార్జి తేజ ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి

7వపేజీ తరువాయి

ముంత్తంశెట్టికి అడుగడుగునా స్థానికులు సాదరస్వాగతం పలికారు. సంక్షేమ పథకాలు అమలు రివ్యూలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కొత్తపేట వాణీ కాలనీ పిట్టవారి గట్టు, రంగూరి వీధిలలో సచివాలయం 1లో 135 సచివాలయం -2లో 502 ఇళ్ల గడప గడపకు తిరిగి జగనన్న 3 ఏళ్ల పరిపాలనా కాలంలో వార్డులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా అందాయని మహిళలు ముక్తకంఠంతో చెప్పడం జరిగింది. వార్డులో ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్థానికులను అవంగి అడగ్గా బొగ్గురోడ్డు సచివాలయం-1 పరిధిలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు రంగూరి వారి వీధి నుంచి జగన్నాథ్ వారి వీధి వరకూ ఉన్న డ్రైనేజీలో లెవెల్‌లో ఉండడం వలన నీరు వెనుకకు వస్తుంది. 1.60 మీటర్ల ఉన్న కాలువను ఎత్తు పెంచవలసిందిగా కోరడం జరిగింది. వాణి స్కూల్ పరిధిలో ఉన్న చిన్న చిన్న రోడ్లు పాడైపోయి ఉన్నాయి మరమ్మత్తులు చేయాలని, విద్యుత్ లైట్స్ వేయాలని, సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని, చిట్టివలసలో ఉన్న స్మశాన వాటికలో మౌళిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని, సమస్యలని త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చేయాలని అధికారులకు ముత్తంశెట్టి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. సమస్యల పరిష్కారంపై సంపూర్ణ హామీ ఇచ్చిన ముత్తంశెట్టికి ప్రజలు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జులు, వార్డు ప్రెసిడెంట్లు, ఆయా పదవుల్లో ఉన్న వారు మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఆర్పీలు పాల్గొన్నారు.

# 28న సీఎం జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటన

7వపేజీ తరువాయి

కాలేజీ నిర్మానానికి ముఖ్యమంత్రి 28వ శంకుస్థాపన చేస్తారని చెప్పారు. 475 కోట్ల రూపాయలతో తాండవ ఇరిగేషన్ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని వివరించారు. మొత్తంమీద ముఖ్యమంత్రి ఈ పర్యటనలో వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని అమర్నాధ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను తనతో పాటు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం కలెక ్టర్, ఎస్పీ పరిశీలించామని ముఖ్యమంత్రి సభా ప్రాంగణం ఎక్కడ ఉండాలి అలాగే హెలిపాడ్‌కి అవసరమైన స్థలాలను పరిశీలించామని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి సభకు కార్యకర్తలు నాయకులు, జగన్మోహన్‌రెడ్డి అభిమానులు, భారీగా తరలివస్తున్నందున వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి అమర్నాధ్ తెలిపారు.

# రుషికొండకు మేమే కమిటీని నియమిస్తాం : ఏపీ హైకోర్టు

7వపేజీ తరువాయి

జారీ చేసింది. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పనులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కమిటీలో ముగ్గురు రాష్ట్రప్రభుత్వ అధికారులను సభ్యులుగా చేర్చడంపై పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాజాగా కమిటీ సభ్యుల నియామకాన్ని సమర్దిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. దీనిపై అసహనం వ్యక్తం చేసిన ధర్మాసనం, పిటిషన్‌పై విచారణ జరిపి కమిటీని తామే నియమిస్తామని స్పష్టం చేసింది. రేపటికి వాయాదా వేసింది.

# సింహాద్రి కుటుంబాన్ని పరామర్శించిన దామా

7వపేజీ తరువాయి

ఆర్థిక సహాయము అందించి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, చేటొండి శ్రీను, శ్రీనివాస్ పట్నాయక్, మేస్త్రి, శ్రీను, ప్రసాద్, ఆర్మీరాజు, మూర్తి యోహాను, సుదర్శన్ కాలనీ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా పరీక్షలతో విశాఖ విమానాశ్రయం ఎలర్ట్

7వపేజీ తరువాయి

నమూనాలు సేకరిస్తున్నారు. విమానంలో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. కరోనా కొత్త వేరియంట్‌తో భయపడాల్సిన పనిలేదని కరోనా జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. విమానాశ్రయంలో ప్రతివారం కరోనా సమీక్ష సమావేశాలు నిర్వహించి పరిస్థితిని నిశతంగా గమనిస్తామని పేర్కొంది. సామాజిక దూరం కూడా పాటించాలని కోరారు. దేశంలోని అన్ని విమానాశ్రయాలలో కరోనా పరీక్షలు నిర్వహిస్తుందని, బెంగళూరు సహా దేశంలోని అన్ని ఎయిర్‌పోర్టులోని ప్రమాణికులకు మాస్క్‌లు తప్పనిసరి అని తెలిపారు. కొత్త వేరియంట్ వెలుగు చూసినప్పటికి దేశంలో గురువారం 185 కరోనా కేసులు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు.

# చంద్రబాబుకు ఘనస్వాగతం

7వపేజీ తరువాయి

జయ జయ నినాదాలతో స్వాగతించారు. ఈ సందర్భంగా విశాఖ విమానాశ్రయ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన ఇదేం ఖర్మ మన రాష్టానికి అంటూ చేపట్టిన కార్యక్రమంలో చంద్రబాబు ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేసారు. అనంతరం ఆయన విజయనగరం జిల్లా రాజాం సమీపంలోని పొగరి ప్రాంతానికి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి వెళ్ళారు. పార్టీ శ్రేణులకు చంద్రబాబు అభివాదం తెలుపుతూ ముందుగా సాగారు.

# సర్పంచ్ కావడమే మా పాపమా.. మూడేళ్ళగా ఆగిన రేషన్

గొలుగొండ డిసెంబర్ 22,ప్రభాతవార్త

చోద్యం సర్పంచ్‌గా రిజర్వేషన్ ప్రాధికన గెలిచి ఐదేళ్ళు ప్రజలకు చేసినందకు నేటి ప్రభుత్వం రేషన్ కార్డు తోలగించిదని మాజీ సర్పంచ్ కోప్పోజు లక్ష్మీ అన్నారు. తాము పూర్తిగా పేదకుటుంబం కావడంతో అప్పటిలో రిజర్వేన్‌లో అవకాశాన్ని బట్టి తనకు అవకాశం ఇచ్చి సర్పంచ్‌గా గెలిపించారన్నారు. అయితే పదవీ కాలం ముగిసి వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే రేషన్‌కార్డు తోలగించారని అవేదన వ్యక్తం చేసారు. అలాగే అప్పటిలో పంచాయితీ కరెంటు బిల్లులు తమ పేరుపై ఉండటంలో కార్డు తోలగించారని అధికారులు తెలిపారుని అన్నారు. విద్యుత్ శాఖ ఉన్నాతాధికారుల వద్దకు వెళ్ళి వాటిని తోలగించినప్పటి నేటికి తమకు రేషన్ కార్డు పునరుద్దరణ కాలేదన్నారు. రోజు కూలీకి వెళితేగాని పూటగడవని స్థితిలో ఉన్న తమకు అధికారుల న్యాయం చేయాలని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. అయితే తాను సర్పంచ్‌గా పనిచేయమే తమ కుటుంబాని శాపంగా మారిందా అన్నారు. ఇప్పటికైనా తమకు రేషన్ వచ్చేలే అధికారులు చూడాలని లక్ష్మీ వేడుకుటుంది.

# హద్దు మీరితే .. కఠిన చర్యలే..!

***న్యూఇయర్ వచ్చేస్తోంది. విశాఖ నగరంలో యువత కొత్త సంవత్సరానికి ఫుల్ జోష్‌లో వెల్‌కమ్ చెప్పడానికి సిద్ధమవుతున్నారు. దీనికి అనుగుణంగానే ప్రైవేట్ ఈవెంట్లు, పబ్బులు, క్లబ్బులు కొత్త సంవత్సరం వేడుకలకు వేదికలు అవుతున్నాయి. ఈ సందర్భంలో రోడ్డు ప్రమాదాలు, దుర్ఘటనలు లేకుండా న్యూ ఇయర్ పార్టీలను నిర్వహించేందుకు విశాఖ నగర పోలీసులు పలు నిబంధనలు, మార్గదర్శకాలను రూపొందించారు. ఈ నిబంధనలను ఈవెంట్స్ నిర్వాహకులు, హోటల్స్, పబ్ యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు తెలిపారు. అలాగే న్యూ ఇయర్ పేరిట హద్దులు దాటితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరిస్తున్నారు.***

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మరో తొమ్మిది రోజుల్లో నూతన సంవత్సరం రానున్న నేపథ్యంలో విశాఖ నగర పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నగరంలో న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా జరుగనున్న సందర్భంగా కొత్త మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ మేరకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబర్ 31, జనవరి 1వ తేదీలలో జరిగే నూతన సంవత్సర వేడుకల కోసం త్రీ స్టార్ హోటల్స్, అంతకంటే ఎక్కువ స్థాయి కలిగిన హోటళ్లు, క్లబ్‌లు, పబ్‌లకు పక్కా నిబంధనలు విధించారు. ఆ రెండు రోజులు ఈ మార్గదర్శ కాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సీపీ సిహెచ్ శ్రీకాంత్ స్పష్టం చేశారు.

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ జారీ చేసిన కొత్త మార్గదర్శకాలు ప్రకారం..

నగరంలో డిసెంబర్ 31, జనవరి 1న తెల్లవారుజామున ఒంటి గంట వరకు ప్రోగ్రామ్ ప్లాన్‌లను కలిగి ఉన్న అన్ని సంస్థలు అనుమతి మంజూరు కోసం కనీసం 10 రోజుల ముందుగా పోలీస్ కమిషనర్‌కి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుదారులు, రాష్ట్ర పబ్లిక్ సేఫ్టీ అమలు చట్టం, 2013 ప్రకారం ఆయా ప్రాంగణాల్లో సీసీటీవీ కెమెరాలు, తగిన భద్రత పాటించడంతో పాటు అసభ్య, అశ్లీలత వంటి చర్యలను చేపట్టరాదు. అలాగే డీజే, మ్యూజిక్ సిస్టంలతోపాటు పటాకుల శబ్దాలు వంటివి 45 డెసిబుల్‌లకు మించకుండా ధ్వని స్థాయిలను నిర్వహించాలి. హోటల్స్, ఈవెంట్ ఆర్గనైజర్లు పార్టీలలో డ్రగ్స్ లేదా ఎలాంటి ఇతర మత్తు పదార్థాలు వినియోగించరాదు. ఇక ఎక్సైజ్‌శాఖ అనుమతించిన సమయం తర్వాత మద్యం సరఫరా చేయరాదని సూచించిన సీపీ, న్యూ ఇయర్ రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించనున్నారు. ఆ రోజున ఎవరైనా మద్యం తాగి వాహనం నడుపుతూ చిక్కితే రూ.పదివేల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్షతోపాటు మూడు నెలలపాటు లేదా దీర్ఘకాలికంగా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయనున్నారు. మద్యం మత్తులో ఉన్న కస్టమర్‌లు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి డ్రైవర్లు, క్యాబ్‌లను అందించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం పబ్‌లు, బార్‌ల నిర్వహణ బాధ్యత, నిర్వాహకులు, మేనేజ్‌మెంట్‌లు వారి స్థాపనకు ట్రాఫిక్ నిర్వహణ, భద్రతల యాక్సెస్ కోసం తగిన సెక్యూరిటీ గార్డులను అందించాలి. దుస్తులు, నృత్య చర్యలు, సంజ్ఞల పదాల మర్యాదను నిర్వాహకులు నిర్ధారించాలి. ఏ ప్రదర్శనలోనైనా అశ్లీలత, నగ్నత్వం ఉండకూడదు. వేదిక వద్ద ఎటువంటి కాల్పుల ఆయుధాలను అనుమతించవద్దని నిర్వాహకులకు హెచ్చరిక సామర్థ్యానికి మించి పాస్‌లు, టికెట్లు,కూపన్‌లు మంజూరు చేయరాదని నిర్వాహకులకు తెలియజేశారు. ఇది శాంతిభద్రతల సమస్యకు దారితీయవచ్చు. ఆర్గనైజర్లు ప్రత్యేక పార్కింగ్‌లు ఏర్పాటు చేసుకోవాలి. నగర ట్రాఫిక్‌కు ఎటువంటి అవరోధాలు ఏర్పడకుండా పార్కింగ్‌లు ఉండాలి. వేదిక లోపల నిర్వాహకులు క్రమబద్ధతను నిర్వహించాలి. జంటల కోసం నిర్వహించే కార్యక్రమాలలో పబ్‌లు, బార్‌లలో మైనర్‌లను అనుమతించకూడదు. ఎవరూ డ్రగ్స్ లేదా నార్కోటిక్స్, సైకోట్రోపిక్ పదార్థాలను ఉపయోగించకూడదని ప్రోగ్రామ్‌ల నిర్వాహకులకు ఖచ్చితంగా పోలీసుల హెచ్చరిక, మేనేజ్‌మెంట్‌లు దానిని నిరోధించడంలో విఫలమైతే అది నిర్వహణ యొక్క అపరాధానికి దారి తీస్తుంది. చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. డ్రగ్స్ రహస్యంగా విక్రయించే పార్కింగ్ ప్రాంతాలు, ఇతర ప్రదేశాలపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నిర్వాహకులు తమ ప్రాంగణంలో క్రమబద్ధమైన పార్కింగ్‌ను చూసుకోవడానికి, అలాగే ప్రవేశ, నిష్క్రమణ ద్వారాల ముందు ట్రాఫిక్‌ను నియంత్రించడానికి తగిన సంఖ్యలో సెక్యూరిటీ గార్డులను నియమించాలి. బాణాసంచా ప్రదర్శన లేదా వినియోగం ఉండకూడదు. జిల్లా అగ్నిమాపక అధికారి, ప్రాంతీయ అగ్నిమాపక అధికారి సూచనలకు నిర్వాహకులు కట్టుబడి ఉండాలి. స్థాపన పనితీరుకు కొనసాగింపుగా వాటికి ఏదైనా నష్టం జరిగినా, పాడైనా, న్యూసెన్స్ అయినా వాటి బాధ్యత దరఖాస్తుదారునిపై ఉంటుంది.

### స్టార్ హోటల్స్, పబ్లు, క్లబ్‌లు, బార్‌లు, రెస్టారెంట్ల నిర్వాహకులకు పోలీసుల సలహాలు, సూచనలు

తాగి డ్రైవింగ్ చేయడం యుఎస్185 ఎంవి యాక్ట్ చట్టం క్రింద నేరం. అనుమతించదగిన ఆల్కహాల్ పరిమితి 30 ఎంజి, 100 ఎంఎల్‌రక్తం వరకూ, అంతకంటే తక్కువ, అంటే 30 మైక్రోగ్రాములు, 100 ఎంఎల్ రక్తం. బ్రీత్ ఎనలైజర్ ద్వారా రికార్డ్ చేయబడిన దాని కంటే ఎక్కువ ఏదైనా ఉల్లంఘనే. తాగి వాహనం నడుపుతున్నట్లు గుర్తించినట్లయితే, మీపై పోలీసులు కేసు నమోదు చేస్తారు. అటువంటి సందర్భంలో డ్రైవింగ్ లైసెన్స్ గల వ్యక్తి మీతో పాటు ఉంటే, అతను బ్రీత్ టెస్ట్ చేయించుకోవాలి. మద్యం సేవించలేదని తేలితే, వాహనం అతనికి ఇవ్వబడుతుంది. లేకుంటే వాహనాన్ని తాత్కాలిక కస్టడీ కోసం పోలీసు స్టేషన్‌కు తరలిస్తారు. కస్టమర్‌లు (ప్రతివాది) వాహనం యొక్క ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌తో పాటు మరుసటి పని దినం పోలీస్ స్టేషన్‌కు వచ్చి వాహనాన్ని వెనక్కి తీసుకోవాలి. పోలీసులు సమన్లు పంపినప్పుడల్లా, మీరు కోర్టుకు హాజరు కావాలి, పోలీసులు మీపై ఛార్జ్ షీట్ దాఖలు చేస్తారు.

### ఈ విధమైన శిక్ష విధించబడవచ్చు

డ్రంకెన్ డ్రైవింగ్ కోసం జరిమానా రూ.10,000, లేదా 6 నెలల జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు, అంతకంటే ఎక్కువ కాలం లేదా శాశ్వతంగా నిలిపివేయబడుతుంది. మైనర్లు వాహనం నడపకూడదు. నడిపితే వాటి యజమానులు బాధ్యత వహిస్తారు. ద్విచక్ర వాహనాల సైలెన్సర్‌లను తొలగించకూడదు. శబ్ద కాలుష్యాన్ని నివారించాలి. కస్టమర్‌లు తమ వాహనాలను ఓవర్ స్పీడ్‌లో నడపడం, ప్రమాదకరమైన డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో రేసింగ్ చేయడం వంటివి వాటి వలన ఎంవి చట్టంలోని సెక్షన్లు 183, 184 ప్రకారం శిక్షార్హులవుతారు. అలాగే పరిమితికి మించి మద్యం సేవించకుండా సహ-ప్రయాణికులను సురక్షితంగా ఇంటికి తీసుకెళ్లగల ఒక రోజు కోసం నియమించబడిన డ్రైవర్‌లను కస్టమర్‌లకు వివరించాలి. అలాగే వారి భద్రత కోసం ప్రముఖ ప్రదేశాలలో పై విషయాన్నీ ప్రదర్శించాలి.

### నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించండి..

మద్యం త్రాగి వాహనములు నడిపే వారిపై, మితిమీరిన వేగంతో వాహనాలను నడిపే వారిపై ఆల్కో మీటర్లతో 130 పైబడి ప్లేస్‌లలో ప్రత్యేక డ్రైవ్ తే.31వ రాత్రి 8 గంటల నుండి 1వ తేదీ తెల్లవారు ఝామున 5 గం. వరకు నిర్వ హించబడును. క్రితం సంవత్సరం మద్యం త్రాగి డ్రైవ్ చేసిన వారికి ఒకటి నుండి పదిహేను దినముల వరకు జైలు శిక్షను న్యాయస్థానం విధించింది. ఆకతాయిలను, మితిమీరి ప్రవర్తించే వారిని, రోడ్లపై చిందులు తొక్కే మందుబాబులను ఇష్టానుసారంగాను మద్యం సేవించి వాహనాలను నడిపేవారిని చిత్రీకరించేందుకు బాడీవార్న్ కెమెరాలను, వీడియో కెమెరాలను ఉపయోగించి, అట్టి వారిపై తగుచర్యలు తీసుకొనబడును. వాహనాలను అతి వేగంగా నడపడం, సైలెన్సర్ తీసి, హారన్స్ అదేపనిగా మ్రోగించి శబ్ద కాలుష్యం చేసే వాహనాలను, రాంగ్ రూటులలో డ్రైవ్ చేయడం, వాహనంపై విన్యాసాలు చేయడం, జిగ్ జాగ్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసే లాంటి చర్యలను నిరోధించడానికి ప్రత్యేక బలగాలను రంగంలోకి దింపి అటువంటి వారి వాహనాలను సీజ్ చేసి, అట్టి వారిపై తగుచర్యలు తీసుకొనబడును. డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇచ్చిన యెడల పిల్లల పైన వాహన యజమానుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొనబడును. హెల్మెట్ ధరించకుండా మోటార్ సైకిళ్ళపై ప్రయాణించడం ప్రమాదం, నేరము. కావున అటువంటి వారిపై కేసులను నమోదుచేయబడును. వాహనాలను అనుమతి లేని చోట పార్కింగ్ చేయరాదు. అట్లు చేసిన యెడల అట్ట వాహానాలను టోయింగు చేసి కేసు నమోదు చేయబడును. ప్రభుత్వ వైన్ షాపులు, బార్లు, క్లబ్‌లు, ఇతర హోటళ్ళు నిర్ణీత సమయం దాటి తెరిచి వుంచితే వారిపై కఠిన చర్యలు తీసుకొబడును. ఫైర్ క్రాకర్స్‌ను (బాణాసంచా) కాల్చరాదు. నూతన సంవత్సరం సందర్భంగా సందర్శకులు బీచ్‌లో సముద్ర స్నానానికి దిగరాదు. శుభాకాంక్షలు తెలిపే నెపంతో మహిళల చేతులను పట్టుకొని వేధించడం, అసభ్యకర పదజాలం ఉపయోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును. డ్రోన్ కెమెరాలతో బీచ్ పరిసర ప్రాంతాలలో నిఘా పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. కావున విశాఖ నగరాన్ని రోడ్డు ప్రమాదరహిత నగరంగా తీర్చిదిద్దటానికి సహకరించి నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.

# మంత్రి గుడివాడ అమర్‌నాధ్ సారధ్యంలో కశింకోట అభివృద్ధి

కశింకోట, డిసెంబరు 22, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటి,పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాధ్ సారధ్యంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి జరిగిందని ఇఐసిపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు తెలిపారు.గురువారం కశింకోటలో గల వైసిపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో బుల్లిబాబు మాట్లాడుతూ వైసిపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కరోనా విపత్తు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి పట్టుదలతో పేద ప్రజల సంక్షేమ పథకాలను కానీ,వైద్య సదుపాయాలు కానీ ఉక్కడా కొతర లేకుండా రాష్ట్రాన్ని కాపాడరన్నారు.కశింకోట విషయికొస్తే మంత్రి గుడివాడ అమర్‌నాధ్ సారధ్యంలో ఎన్నడూ లేని విదంగా కశింకోటలో 745 ఇళ్ల పట్టాలు పంపిణీ చేసామని తెలిపారు. వైఎస్సార్ కాలనీ ఇప్పటికి 80 శాతం నిర్మాణాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఎన్నికలలో భాగంగా కశింకోటలకు గుడివాడ అమర్‌నాధ్ ఇచ్చిన హామీల మేరకు 4 వేల నుంచి 5 వేల వరకు డ్రైనేజీలు,సిసి రోడ్లు పూర్తయ్యాయని తెలిపారు. 1కోటి 50 లక్షల రూపాలయ కొత్త అభివృద్ధి పనులు శ్రీకారం చడతామని తెలిపారు. శ్మశాన వాటికను 1కోటి 30 లక్షతో అభివృద్ధి చేసామని మళ్ళ బుల్లిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో యల్లపు శ్రీను పాల్గొన్నారు.

# జోగంపేట హైస్కూల్లో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం

గొలగొండ డిసెంబర్ 22,ప్రభాతవార్త

జాతీయగణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా జోగంపేట హైస్కూల్లో విద్యార్థుకు ప్రత్యేక పోటీలను నిర్వహించారు. జాతీమగణితశాస్త్ర శ్రీనివాసరామానుజన్ భారతీయ గణితశాస్త్రజ్ఞుడు అని తెలిపారు. అయన యెక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. రుంగులతో అద్దిన గణిత మూలాలను తయారుచేసారు. గణితంలో ఏటువంటి అనుభం లేకుండా గణిత విశ్లేషణ సంఖ్య సిద్దాంతం,అనంత శ్రేణి,నిరంతర భిన్నాలకు గణనీయమైన కృషి చేసారని అన్నారు. గణిత సమస్యలు పరిష్కారాలతో సహ సరిష్కరించలేనివిగా గుర్తించారని తెలిపారు. అనతరం గణితనామాలను తెలియజేస్తన్న సిహ్నానాలను వ్రాసారు. గణితశాస్త్ర పితాహుడు సి రామానుజం జన్మదినం సందర్భంగా గిణిత దినోత్సవం జపుకుటున్నామని తెలిపారు. అందిచిన గణిత విలువల గురించి విద్యార్థులకు వివరించారు. జీవితంలో ఉన్నతమైన శిఖరానలు ఏలా అందుకోవాలో రామాజుజుం చేసిన కృషే నిదర్శనంగా చెప్పారు. అలాగే గణితం ప్రతీ ఒక్కరికి అవసంగా గుర్తించి చిన్నపాటి లెక్కల నుండి భారీ అంచనాలకు గణితమే మూలమని అన్నారు అటువంటి మహనీయులు మూలాలను ప్రతీఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలని సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాధాన ఉపాధ్యాయులు సరోజిని,పిఇటి లోవరాజు.ఉపాధ్యాయులు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రాధానం చేసారు.

## నూతన విద్యా విధానం జగనన్నతోనే సాధ్యం



గంట్యాడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త : నూతన విద్యా విధానం జగనన్నతోనే సాధ్యమని గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు. మండలంలోని రామవరం జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలలో అంటే కనీస సౌకర్యాలు ఉండేవి కావని ప్రస్తుతం జగనన్న ప్రభుత్వంలో నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సర్వాంగ సుందరంగా నిర్మాణాలు చేపట్టారని బైజ్యూస్ సంస్థ ద్వారా పూర్తి సాంకేతి కథతో ట్యాబ్లు రూపొందించడం జరిగిందని ప్రతిదినము విద్యార్థి ఏ సబ్జెక్టు చదువుతున్నాడో వారి యొక్క క్లాస్ టీచర్ లాగిన్‌లో తెలిసిపోతుందని విద్యార్థులు మరే ఇతర ప్రైవేట్ యాపాలను గాని యూట్యూబ్ వంటి ప్రైవేట్ మాధ్యమాలు గానీ చూసేందుకు వీలుకాదని అన్నారు. ప్రతి విద్యార్థిచదువుకునే స్థాయిలో ఉండాలన్నదే జగనన్న లక్ష్యమని ఎంపీపీ హైమావతి అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలనే విప్లవాత్మకమైన మార్పులను విద్యారంగంలో తీసుకుని వస్తున్నారని జడ్పిటిసి వర్రీ నరసింహమూర్తి అన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకుని వృద్ధి రావాలని కనీ విని ఎరుగని రీతిలో జగనన్న కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు, రాజు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు, ఇంచార్జి స్వర్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు మరో జన్మ : ఎమ్మెల్సీ ఇందుకూరి



శృంగవరపుకోట, డిసెంబర్ 22 ప్రభాతవార్త : కనుచూపు పొందడమంటే మరోజన్మ ఎత్తినట్లేనని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. గురువారం మండలంలోని భర్తా పురం గ్రామంలో డా.వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం కింద అంధత్వ నివారణ లక్ష్యంగా 'విశాఖ శంకర్ఐ ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భర్తాపురం,పెధఖండేపల్లి గ్రామాలలో విశాఖపట్నంకు చెందిన 'కన్సర్న్ చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో పేద గిరిజనులుకు ఎమ్మెల్సీ రఘురాజు చేతులు మీదుగా దుప్పట్లు, క్లాత్ బ్యాగ్‌లు అలాగే భర్తాపురం గ్రామానికి చెందిన వికలాంగురాలికి వీల్ చైర్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత ధృక్పదంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పేదలకు సహాయం చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ పికె జోష్, శంకర్ ఐ ఫౌండేషన్ వైద్యాధికారులు, సిబ్బంది, ఎంపిపీ సోమేశ్వర రావు, వైస్ ఎంపిపీ సుధారాజు, కిల్తంపాలెం, పెధఖండేపల్లి సర్పంచ్‌లు సుంకర ఈశ్వరావు, యాళ్ళ రమణ, మాజీ ఎంపిపీ ఒంటి అప్పారావు, ఎంపిటిసి బొదల దేముడు, ఉప సర్పంచ్ కండెల రాము, వైసీపీ నేతలు సుంకర బుల్లి, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

### పిహెచ్‌సికి పూర్తిస్థాయిలో
## హెల్త్ అసిస్టెంట్లు నియమించాలి
### - ప్రజా సంఘాలు డిమాండ్



పాచిపెంట, డిసెంబర్ 22 ప్రభాతవార్త : పాచిపెంట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో హెల్త్ అసిస్టెంట్లు నియామకాలను చేపట్టే మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని సిఐటియు ప్రజా సంఘాల డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పాచిపెంట ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో విలేకరులతో సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ మండలమైనప్పటికీ సంబంధిత అధికారులు ఉన్న హెల్త్ అసిస్టెంట్లు నీ వేరే చోటకి బదిలీ చేయడం వల్ల కనీస వైద్యం అందించలేక పోతున్నారని చింత పోలిరాజు కోరాడ ఈశ్వరరావు ల ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో కనీసం రెండు సచివాలయాలకు ఒక హెల్త్ అసిస్టెంట్ ఉండాలి కానీ నలుగురు ఉన్న హెల్త్ అసిస్టెంట్‌లో ఇద్దరినీ వేరే ప్రాంతాలకు బదిలీ చేయడం అనేది జరిగింది. ప్రస్తుతం ఆరు మంది హెల్త్ అసిస్టెంట్లు ఉంటే తప్ప ఈ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందవు అందువలన ప్రభుత్వం అధికారులు ఏజెన్సీ ప్రాంతం ఐటిడిఏ పరిధిలో ఉన్నటువంటి పాచిపెంట మండలంలో హెల్త్ అసిస్టెంట్లు పోస్టులను భర్తీ చేసే యుద్ధ ప్రాతిపదికన మరో నలుగురు హెల్త్ అసిస్టెంట్లు నియామకాలు చేపట్టాలనీ కోరారు. ఐటీడీఏ పరిధిలో ఎంతో ప్రాధాన్యత కలిగినటువంటి ఈ ప్రాంతాల్లో ఉన్నటువంటి పోస్టులను మైదాన ప్రాంతాలకు బదిలీ చేయడం సరైనది కాదని ఇప్పటికైనా హెల్త్ అసిస్టెంట్లు నియమాలను చేపట్టి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్ని దృష్టిలో పెట్టుకొని మెరుగైన వైద్యము అందించే విధంగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పి.వెంకటేష్ లంక గౌడు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన గణిత అవధానం



బాడంగి, డిసెంబర్ 22 ప్రభాతవార్త : శ్రీనివాస రామానుజన్ జయంతి, జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా బాడంగి జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యా యులు సిద్ధాంతం త్రినాథరావు ఆధ్వర్యంలో ప్రముఖ గణిత అవధాని బొమ్మరిల్లు నాగేశ్వరరావు నిర్వహించిన గణిత అవధానం పృచ్ఛకులను, విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది పృచ్ఛకులు అడిగిన గణిత ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా త్రినాథరావు మాట్లాడుతూ లెక్కలు అంటే భయపడేవాళ్లకు ఈ అవధానం చూస్తే తేలికగా లెక్కలు నేర్చుకోగలం అనిపిస్తుంది అది అవధానం మహిమ, ప్రజ్ఞా పాటవం, ధారణ, మననం,సంక్షిప్తత,తేలికగా మాట్లాడటం, సరస సంభాషణతో మెప్పు పొందడమే అవధాన కళ అని మన పాఠశాలలో అవధాని చేయటం గొప్పవిషయం అని తెలిపారు విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రాజెక్టులు, దివ్యాంగ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు ఈ కార్యక్రమంలో రామానుజ గణితక్లబ్ సభ్యులు సత్యన్నారాయణ, మోహన్, సింహాచలం ఇతర ఉపాధ్యాయులు గణితాభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విజయనగరం రోడ్ షోకు తరలిరావాలి
### - టిడిపి సీనియర్ నాయకుడు రవిశేఖర్



నెల్లిమర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త : విజయనగరం కోట జంక్షన్‌లో ఈ నెల 24వ తేదీ సాయంత్రం జరుగనున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు రోడ్‌షోకు, బహిరంగ సభకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ సూచించారు. నెల్లిమర్లలో గురువారం జరిగిన పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశంలో రవిశేఖర్ మాట్లాడారు. చంద్రబాబు రోడ్ షో,బహిరంగ సభలను విజయవంతం చేయడంలో నెల్లిమర్ల మండల పార్టీ కార్యకర్తలు, నాయకులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ విషయాన్ని అన్ని గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు ప్రతిష్టగా భావించి కార్యకర్తలను తరలించాలని అన్నారు. చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని, ఈ విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్రంలోని వైసిపి పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రవిశేఖర్ పేర్కొన్నారు. ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.వైసిపి ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో అప్రజాస్వామ్యం రాజ్యమేలుతున్నదని, అరాచకాలు జరుగుతున్నాయని, మహిళలకు రక్షణ కరువయిందని విమర్శించారు. విద్యుత్,ఆర్‌టిసి చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. అయినప్పటికి పాలకుల్లో ఎలాంటి స్పందన కానరాక పోవడం దురదృష్టకరమని రవిశేఖర్ అన్నారు.ఈ సమావేశంలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నగరపంచాయితీ కమిటి ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి నగర పంచాయితీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు హాజరయ్యారు.

## సచివాలయం సేవలపై కలెక్టర్ అసంతృప్తి
### - గృహనిర్మాణ పనులపై అసహనం
### - నారాయణపురంలో కలెక్టర్ పర్యటన




విజయనగరం రూరల్, డిసెంబరు 22 ప్రభాతవార్త: విజయనగరం మండలం జమ్ము నారాయణపురం సచివాలయ కలెక్టర్ ఎం.సూర్య కుమారి అసంతృప్తి వ్యక్తం చేశారు.అదే విధంగా జగనన్న గృహనిర్మాణాల ప్రగతీపై కూడా ఆమె అసహనం వ్యక్తం చేశారు గురువారం కలెక్టర్ జమ్ము నారాయణపురం గ్రామ సచివాలయాన్ని, రేషన్ డిపోను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకం క్రింద లబ్దిదారులకు అందిస్తున్న ఉచిత బియ్యం పంపిణీని పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సచివాలయంలో సిబ్బంది హాజరును, రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. పోషకాహార పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, మెనూ అమలు, వేక్సినేషన్, ఆరోగ్య తనిఖీలపై ఆరా తీశారు. జలజీవన్ మిషన్ పనులు, నాడునేడు పనులపై ప్రశ్నించారు. గ్రామంలో జరుగుతున్న జగనన్న గృహ నిర్మాణాలపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ గుండాల నరేష్ కోరిక మేరకు, కాలనీలో గ్రావెల్ రోడ్లు నిర్మాణానికి రూ.5లక్షలను కేటాయించారు. వెంటనే రహదారులు వేయాలని సర్పంచ్‌ను కోరారు. రహదారులు పూర్తయినవెంటనే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య పనులను మెరుగుపర్చాలని, ఎస్‌డబ్ల్యూపిసి ని వినియోగంలోకి తేవాలని కోరారు. రబీ సీజనుకు ముందు పచ్చిరొట్ట వేయాలని, దీనివల్ల ఎరువుల వాడకం తగ్గుతుందని సూచించారు. అర్హులందరికీ వైఎస్ఆర్ బీమా వర్తింపజేయాలన్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు సేవలను విస్తృతం చేసి, ప్రజలకు మరింత చేరువ కావాలని కోరారు.

## పేదకుటుంబాల్లో విజ్ఞాన కుసుమాలు విరభూయాలన్నదే సర్కార్ ధ్యేయం



గరివిడి, డిసెంబర్ 22 ప్రభాతవార్త : విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కంకణం కట్టుకుందని జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జిశ్రీనివాస రావు అన్నారు. మెరికల్లా విద్యార్థులను తీర్చి దిద్దడమే సర్కార్ ధ్యేయమని అందులో భాగమే ట్యాబ్‌లు ద్వారా బోధన అని ఆయన పేర్కొన్నారు. మండలంలోని కొండపాలెం (గరివిడి) ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేసిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించారు. మండలంలో 597 మంది విద్యార్థులకు 68 మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నారు. అందులో భాగంగా 260 ట్యాబ్‌లు గురువారం పంపిణీ కార్యక్రమం రిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన ట్యాబ్‌లతో మరింత మెరుగైన విద్యాబోధన ఒక్క జగన్ సర్కార్ హయాంలోనే సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు ట్యాబ్‌లు సద్వినియోగం ద్వారా ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను పొందాలని ఆయన ఆకాంక్షించారు. గతంలో ఏ ప్రభుత్వం అందివ్వని విద్య, విద్యా ప్రమాణాలు, ఆధునాతన భవనాలు, సరికొత్త సౌకర్యాలు విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ప్రతీ పేద కుటుంబంలోనూ విజ్ఞాన సుమాలు విరభూయడమే లక్ష్యంగా, ఉత్తమ విలువలతో కూడిన విద్యనందించేందుకు జగన్ సర్కార్ చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు అందండలు అందివ్వాలని ఆయన కోరారు. కాగా 39 మంది దివ్యాంగ విద్యార్థులకు ఉచిత బస్సుపాసులను ఈ సందర్భంగా ఆయన అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇతర అంశాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, తహశీల్దార గోవింద్, ఎంఇఒ పి.రామారావు, ఎంఆర్‌టి జి.వి.రమణరావు, వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వరరావు, కొణిశికృష్ణంనాయుడు, బమ్మిడి అప్పలస్వామి, పి.ప్రమీల కుమార్, శివుకు కాంతారావు, గేదెల ఆదినారాయణ, వలిరెడ్డి లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు అంకితభావంతో విధులు నిర్వహించాలి



గరుగుబిల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త : వాలంటీర్లు అంకితభావంతో విధులు నిర్వహించాలని మండలపరిషత్ అభివృద్ధి అధికారిని జి.పైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం చినగుడబ,పెద్దూరు, లఖనాపురం, గ్రామాల పరిధిలో నూతనంగా ఎంపికైన వాలంటీర్లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన వాలంటీర్లు సక్రమంగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందాలని కోరారు. అదేవిధంగా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు మంజూరుకి సంబంధించి దరఖాస్తులను ఎప్పటి కప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం సీనియర్ సహాయకులు ఎస్.అర్జునరావు, జూనియర్ సహాయకులు ప్రసూనకుమారి, ఆఫీస్ సిబ్బంది అలజంగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మార్కెట్‌యార్డ్ చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకరణ



బొబ్బిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త : బొబ్బిలి మార్కెట్ యార్డ్ నూతన కార్య వర్గం పదవీ బాధ్యతులు స్వీకరించారు. గురువారం మార్కెట్ యార్డు నూతన కార్య వర్గం చైర్మన్‌గా బొమ్మి శ్రీనివాసరావు పదవీ బాధ్యతులు స్వీకరించారు. వీరితో పాటు తెంటు పార్వతి ఉపాధ్యక్షులుగా , మరో కొంతమంది డైరెక్టర్లుగా ఎంపికయ్యారు. వీరంతా ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆద్వర్యంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసినవారికి మంచిరోజులు వస్తాయన్నారు. శ్రీనివాసరావుకు మరి కొంతమందికి పదవి అలాగే వచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులు పక్షపాతి ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. ఈ ప్రాంత చెరుకు రైతులకు బకాయి పడ్డ 40 కోట్లు ప్యాక్టరీ ఆస్తులు అమ్మి రైతులకు కట్టించామని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ప్రాంత ప్రజలకు క్షమాపన చెప్పాలన్నారు. తన హయాంలో 40 కోట్లు బకాయులతో మూతకు గురైనా కనీసం పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యే వెంకటచినప్పలనాయుడు చొరవతో రైతులకు 40 కోట్లు రికవరీ చేసారన్నారు. తోటపల్లి, అంకలాం సాగునీటి పనులు పూర్తి చేసామన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా చేసిన సుజయ్ బొబ్బిలి నియోజకవర్గం అభివృద్ధికి ఏం చేసారో చూపెట్టాలని పని చేసారని చూపెట్టాని సవాల్ విసిరారు. ధాన్యం కొనుగోలుచేసి 15 రోజుల్లో అకౌంట్‌కు జమచేయగం జరుగుతుందన్నారు. రోడ్డు విస్తరణ చేయలేక విడిచిపెట్టారన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే నష్టానికి వెనుకాడకుండా పూర్తిచేస్తున్నారని ప్రశంసించారు. 94 కోట్లుతో పట్టణానికి తాగునీరు పనులు చేపట్టామన్నారు. 1000 కోట్లు రూపాయులతో ఇంటికి కుళాయిలు జలజీవన మిషన్‌తో పనులు జరుగుతున్నా యన్నారు. బొబ్బిలికి రెవిన్యూ డివిజన్ తెచ్చింది మేమేనన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు శంకుస్థాపన చేసి విడిచి పెట్టారన్నారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహనరావు ప్రభుత్వానికి ఓటువేసి గెలిపించవలసిన సమయం ఆసన్నమైందని పిలుపు నిచ్చారు. బారీ ఊరేగింపుతో శ్రీనివాసరావు పదవీ బాధ్యతలకు వచ్చిన ప్రజలను అభినందించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ పదవిని సద్వినియోగం చేసుకొన్ని రైతులు కష్టసుఖాల్లో పాలు పంచుకొంటా నన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీలు, ఎంపిపి శంబంగి లక్ష్మి, శంబంగి వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.వి.నిబంధనలు ఉల్లంఘనపై 719 కేసులు
### - ఇసుక అక్రమ రవాణాలపై దాడులు



విజయనగరం క్రైం డిసెంబర్, 21 ప్రభాతవార్త : మోటారు వెహికల్ నిబంధనలు ఉల్లంఘన, ఇసుక అక్రమ రవాణా, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎస్పీ ఎం. దీపిక ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు బుధవారం దాడులు, తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. నెల్లిమర్ల, భోగాపురం, గుర్ల పోలీసు స్టేషన్ల పరిధిలో ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న వారిపై పోలీసులు దాడి చేసి, నలుగురిని అదుపులోకి తీసుకొని, ఒక ట్రాక్టరు, 2 లారీలు, 28.5 టన్నుల ఇసుక స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై 46 కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 18 కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 719 కేసులు నమోదు చేసి, ఈచలానాగా రూ. 1,68,715లను విధించారు.ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 60 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటి వరకు 7,86,256 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 4,57,685 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
శుక్రవారం, 23 డిసెంబర్ 2022

## సైకో పాలన పోవాలి.. సైకిల్ పాలన రావాలి
### - టీడీపీ అధినేత చంద్రబాబు





విజయనగరం (ప్రభాత వార్త) : ఏపీలో సైకో జగన్‌రెడ్డి పాలన కొనసాగుతోందని టీడీపీ అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. టీడీపీ అధినేత చంద్రబాబు విజయనగరం పర్యటనలో భాగంగా రాజాం రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త మీద పన్ను వేసిన చెత్త సీఎం.. జగన్‌రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ సిద్ధమని ప్రకటించారు. వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదని జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. పన్నులమీద పన్నులు వేస్తూ ప్రజలను దొచుకుంటున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్రపై జగన్‌ది సవతి ప్రేమ అని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమను తీసుకురాలేదని విమర్శించారు. జగన్ ఉత్తరాంధ్రనే కాదని, రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీని కాపాడే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

### 'పండు' చూపు పడిందంటే
## 'దారి' పడాల్సిందే!!
### - నగరంలో 'రామ'లీలలు







విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : నగరంలో ఆయనొక ప్రముఖ వ్యక్తి. ఒకవైపు వ్యాపారవేత్తగా.. మరోవైపు రాజకీయవేత్తగా ఆయనకు ఎంతోమంది 'పెద్ద'ల అండదండలు ఉన్నాయి. ఆయన అనుకుంటే ఏ పన్నైనా అఘమేఘాల మీద చేయగలరు. ఆయన ఏది పట్టుకున్నా 'పండు' పండ వల్సిందే. ఆయన చేస్తున్న 'రామ'లీలలు అన్నీఇన్నీ కావు. ఆయన నిర్మించే బహుళ అంతుస్తులకు, షాపింగ్‌మాల్స్‌కు మున్సిపల్ నిధులతో రోడ్లు వేయించుకుంటారు. ఆయనకు నిబంధనలు అడ్డురావు. ఒక పెద్దనేత అండదండలు పెద్దఎత్తున ఉండటంతో అధికారులు కూడా ఎదురు చెప్పరు. నిబంధనలకు విరుద్ధంగా జరిగే పనులను చూసీచూడనట్లుగా మౌనం వహిస్తారు. ఇందుకు ఉదాహరణగా సిఎంఆర్ రోడ్డులో కొద్దిరోజుల క్రితం ప్రారంభించిన షాపింగ్‌మాల్‌కు వెళ్ళడానికి అఘమేఘాలమీద బి.టి రోడ్డు వేయించారనే ప్రచారం జరగ్గా, నగరంలో కొత్తగా ప్రారంభించిన మరో షాపింగ్ కాంప్లెక్స్‌కు ఏకంగా పార్కు మధ్య నుంచే రోడ్డు నిర్మించారనే ప్రచారం తాజాగా తెరపైకి వచ్చింది. స్థానికంగా ఉన్న ఆ ప్రముఖ వ్యాపారవేత్తకు పెద్దఎత్తున లబ్ది (అద్దె) చేకూర్చేందుకు నగరం నడిబొడ్డులో ఉన్న అత్యంత ప్రాధాన్యత కలిగిన నెహ్రూపార్కు మధ్య నుంచి ప్రముఖ షాపింగ్‌మాల్‌కు రోడ్డు నిర్మించారనే ప్రచారం నగరంలో షికార్లు చేస్తున్నాయి. ఒకప్పుడు నగరంలో ఎంతో ప్రాచుర్యం పొందిన సిటీక్లబ్, కోడిరామ్మూర్తి వ్యాయామశాల రోడ్లు శిథిలావస్థలో ఉండగా, ఆ రోడ్లు గురించి పట్టించుకోకుండా అదిత్య సినిమాహాల్ నుంచి ఫైర్ ఆఫీస్ జంక్షన్ వరకు బి.టి రోడ్డును నిర్మించారనే ఆరోపణలు నగరప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. అయితే పార్కు మధ్యలో నుంచి కొత్తగా ప్రారంభించిన షాపింగ్‌మాల్‌కు ప్రయోజనం చేకూర్చడం కోసమే ఈ రోడ్డు నిర్మించారని చర్చ జరుగుతోంది. మరో అత్యంత కీలకమైన నాయకుడుకి బహుళ అంతస్తు భవనంలో కొంతమేరకు వాటాలు ఉండటంతో బట్టల వ్యాపారానికి ప్రసిద్ధి చెందిన ఉల్లివీధి నుంచి ఫైర్‌ఆఫీస్, నెహ్రూపార్కు మీదుగా నేరుగా షాపింగ్‌మాల్‌కు వెళ్ళేందుకు వీలుగా రోడ్డు నిర్మించారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉల్లి వీధిలో బట్టలు కొనుగోలు చేసేందుకు వెళ్ళిన ప్రజలు షాపింగ్‌మాల్‌కు వెళ్ళేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వాహనాల రాకపోకలకు ఆంటకం లేకుండా చేసేందుకు ముందు చూపుగా ఈ రోడ్డు నిర్మించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు నగరంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన నెహ్రూ పార్కును రెండు ముక్కలు చేసి రోడ్డును నిర్మించడంతో కళాహీనంగా మారింది. ఈ పార్కును ఆనుకుని ఉన్న కోడిరామ్మూర్తి రోడ్డులో రాకపోకలు నిలిపివేసి నెహ్రూపార్కు మధ్య నుంచి రోడ్డు నిర్మించారు. ప్రస్తుతం నెహ్రూపార్కు మలమూత్రాలకు, సంచార జాతులవారికి నిలయంగా మారింది.

## అంగరంగ వైభవంగా ఫోర్ట్‌సిటీలో రామానుజన్ వారోత్సవాలు



విజయనగరం కలెక్టరేట్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : పోర్ట్‌సిటీ పాఠశాలలో ఈ నెల 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు రామానుజన్ పుట్టిన రోజు పురస్కరించుకుని గణిత వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ గణిత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్, గణిత పజిల్స్ గణిత విషయానికి సంబంధించి వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు, గణితంనకు సంబంధించిన సెమినార్స్ జరిగాయి. ఉపాధ్యాయులు విద్యార్థులకు గణితం మీద భయం పోగొట్టడానికి సులువైన పద్ధతులను వివరించారు. షార్ట్‌కట్ మేథోడ్స్‌ను విద్యార్థులకు వివరించారు. తద్వారా విద్యార్థులకు గణితం సబ్జెక్టు అంటే భయంపోయి మక్కువ ఏర్పడే విధంగా అవగాహన కల్పించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు మాట్లాడుతూ శ్రీనివాసరామానుజన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ గిరిజారాణి, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, అడకమిక్ అడ్వయిజర్ రోయినాఖాన్, గణిత సబ్జెక్టు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.

## గంజాయి సేవించిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు



విజయనగరం క్రైం డిసెంబర్ 22 ప్రభాత వార్త : విజయనగరం పట్టణంలో గంజాయి సేవించిన ఇద్దరు వ్యక్తులను వన్ టౌన్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వినియోగం పై పోలీసులుదృష్టి సారించారు రైల్వేస్టేషన్ పార్కింగ్ వెనుక భాగంలో గంజాయి సేవిస్తున్న పట్టణంలో గంజిపేకు చెందిన ఆక్కివరపు లక్ష్మణ్, కొప్పిలి పవన్ కుమార్ అరెస్టు చేసి వారి నుంచి 350 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బి.వెంకట్రావు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు జెడ్పీటీసీ ప్రశంసలు



**విజయనగరం రూరల్, డిసెంబర్ 22 ప్రభాత వార్త :**
రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న విజయనగరం మండలం జొన్నవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను జెడ్పీటీసీ సభ్యులు కెల్ల శ్రీనువాసరావు ప్రశంసించారు. ఈ నెల 17వ తేదీ నుండి 19 వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా కుతుకులూరు గ్రామంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 17 స్కూల్ గేమ్స్ ఖోఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో పాల్గొన్న విజయనగరం జిల్లా జట్టుకు జొన్నవలస విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు.ఈ మేరకు విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు ఈపు విజయకుమార్, పాఠశాల సిబ్బందిని జెడ్పీటీసీ సభ్యులు కెల్ల శ్రీనువాసరావు కెల్ల శ్రీనివాసరావు అభినందించారు.

# ఫ్లెక్సీల తొలగింపు!

## – వార్తకు స్పందన



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
నగరంలోని ప్రధానమైన జంక్షన్‌లలో ఉన్న ఫెక్ల్సీలను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు గురువారం తొలగించారు. ఈ నెల 20వ తేదీన విచ్చలవిడిగా ఫ్లెక్సీలు అనే శీర్షికతో వార్తలో వచ్చిన వార్తపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు స్పందించారు. ఈ మేరకు యుద్ధ ప్రాతిపదికన తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరంలో ఫ్లెక్సీలు ఏర్పాటు కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ సిటీప్లానర్ సి.హెచ్.మధుసూధనరావు గురువారం సాయంత్రం 'ప్రభాతవార్త'కు తెలియజేశారు.

# సమగ్ర భూసర్వేకు రైతులు సహకరించాలి



**వేపాడ డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర భూసర్వేకు రైతులు సహకరించాలని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు సూచించారు.మండలంలోని నీలకంఠరాజపురం రెవెన్యూలో శుక్రవారం నుంచి జరగనున్న సమగ్ర భూసర్వేకు సంబంధించి గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూలో సుమారు 373ఎకరాల భూమికి సంబంధించి జరపనున్నసర్వేకు రైతులు సహకరించాలన్నారు. ఇందుకు సంబంధించి రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు, ఇతరత్రా వివరాలుతో కూడిన పత్రాలు కలిగి ఉంటే సర్వే అధికారులకు చూపాలన్నారు . ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్, పిఏసిఎస్ అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు, సర్పంచ్ గొటివాడ దేవి, ఉప సర్పంచ్ కండిపల్లినాయుడు,మిల్క్ సొసైటీ అధ్యక్షులు పోతల వెంకటరమణ , చినగుడిపాల సర్పంచ్ రాము నాయుడు, రైతులుపాల్గొన్నారు.

# నవరత్నాలే జగనన్నను గెలిపిస్తాయి : ఎమ్మెల్యే కడుబండి



**శృంగవరపుకోట, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
నవరత్నాలే జగనన్నను గెలిపిస్తాయని మళ్లి సీఎంగా జగన్ పగ్గాలు చేపడతారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. గురువారం మండలంలోని తిమిడి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వాటి లబ్ది గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.రాజకీయాలకతీతంగా సీఎం జగన్ సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.ఇక వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి నేరుగా ప్రజలవద్దకే పరిపాలన అందించిన ఘనత సీఎం జగన్ కే దక్కిందన్నారు. ప్రస్తుతం ఏగ్రామానికి వెళ్లినా మళ్లి సీఎంగా జగనన్నే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకడ రాంబాబు, సర్పంచ్ ఒబ్బిన త్రినాధమ్మ ,ఎంపిటిసి ధర్మారావు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ యూనిట్లు స్థాపించాలి

## – డిఆర్‌డిఎ పిడి కళ్యాణ్ చక్రవర్తి



**బాడంగి డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
శిక్షణ పొందిన ప్రతి మహిళ యూనిట్లు స్థాపించినందుకు ప్రోత్సహించడం జరుగుతుందని డిఆర్‌డిఏ పిడి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. గురువారం స్థానిక ఎత్తుకనా సమీపన గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో నాబార్డ్ సకారంతో 15 రోజులు పుట్టగొడుగులపై శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలను అందజేసే సమయంలో డిఏడిఎపిడి మాట్లాడుతూ శిక్షణ అనంతరము ప్రతి ఒక్కరూ పుట్టగొడుగులు యూనిట్లు స్థాపించి వారి కుటుంబానికి చేదోడు వదలడుగా నిలవాలని మహిళలను కోరారు. నాబార్డ్ ఏజీఎం నాగార్జున మాట్లాడుతూ నాబార్డ్ సహకారంతో మహిళలకు ఇలాంటి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణను మహిళలు సద్వినియోగపరచుకోవాలని ఆయన అన్నారు. ప్రతి మహిళ పుట్టగొడుగు యూనిట్లు స్థాపించి వ్యాపారంలో మెలకువలు తెలుసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత సమయంలో మహిళలు కుటుంబానికి ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉండాలంటే వ్యాపారాలు చేసి కుటుంబాన్ని సహకారం అందించాలని కోరారు.దీక్ష మహిళవెల్ఫేర్ సొసైటీ సీఈవో ఎల్ శాంతి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు మా మహిళలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అధికారులను కోరారు. తీసుకున్న మహిళలకు యూనిట్లు స్థాపించేందుకు వెలుగు వారు సహకారాలు అందించాలని శాంతి కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏసీ లక్ష్మీనాయుడు పలువురు జిల్లా అధికారులు మరియు వెలుగు ఎపిఎం భాగ్యలక్ష్మి సీసీలు మహిళలు దీక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిపేటలో గడపగడపకు



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
నగరంలోని 36వ డివిజన్ మజ్జిపేటలో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం సాయంత్రం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రానికి తిరిగి ముఖ్యమంత్రిగా వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా కోలగట్లను గెలిపించాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ బాలిపద్మావతి, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, వైఎస్సార్ సిపి నాయకులు బాలి కృష్ణారావు, మొయిద ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్‌కు సిరిపురం విద్యార్థులు



**సంతకవిటి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
ఈనెల 23,24 తేదీలలో ప్రకాశం జిల్లా కడవ కోడూరులో జరుగు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సిరిపురం క్రీడాకారులు ఈ నెల 14వ తేదీన ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ శ్రీకాకుళంలో జిల్లాఅథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీలలో ఆర్ఎల్ఎ సిరిపురం విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు,అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ. వజ్జ.వెంకటరావు తెలిపారు, వీరు అండర్ 16 వయో విభాగంలో 2 కిలోమీటర్లు రన్నింగ్‌కు 1.పాలవలస రాజ్ కుమార్, 2.పాండ్రంకి శ్రీలతలు, అండర్ 18 విభాగంలో బోర వెంకటలక్ష్మి కిలో మీటర్లు రన్‌కు ఎంపిక అయ్యారు. వీరికి శ్రీ.బుడ్డేపు. సన్యాసిరావు రిటైర్డ్ రైల్వే డిపార్ట్‌మెంటు 1000లు, గ్రామ సర్పంచ్ డోల తిరుపతిరావు 1500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్, ఉపాధ్యాయులు మహాలక్షుమయ్య, వెంకటరావు, ఆదినారాయణ, ఈశ్వరమ్మ, నారాయణబాబు, సత్తిరాజు, మురళి కృష్ణ పాల్గొన్నారు.

# జనవరి 12న వాజీ రంగోలీ పోటీలు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
తెలుగువారి సంస్కృతిలో ముగ్గు ఒక భాగమని విజయనగరం డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పేర్కొన్నారు. గురువారం ఉదయం భగవాన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాజీ రంగోలి పోటీల వాల్ పోస్టర్లను శ్రావణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఆడవారికి ఎంతో ఇష్టమైన ముగ్గులకు సంబంధించి ప్రతీ ఏటా రంగోలి పేరుతో వాజీ ఛానల్ పోటీలను నిర్వహిస్తోందన్నారు. గత 26 ఏళ్లుగా వాజీ ఛానెల్ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందచేయడమే లక్ష్యంగా సంక్రాంతి పండుగకు ముందుగా రంగోలీ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది జనవరి 12వ తేదీన విజయనగరం ఆనందగజపతి ఆడిటోరియంలో జరిగే వాజీ రంగోలీ పోటీలలో మహిళలు, బాలికలు పాల్గొని విలువైన బహుమతులు గెలుపొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాజీ ప్రతినిధులు సముద్రాల గురుప్రసాద్, సూరంపూడి రమేష్, కె.ఆర్.కె.రాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రైవేటు విధానాలను మానుకోవాలి

## ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాములు డిమాండ్



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే విధానాలను మానుకోవాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.రాములు డిమాండ్ చేశారు. ఆర్టీసీ ప్రైవేటీకరణ విధానాలను మానుకోవాలని డిపో కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ అద్దెబస్సులను దశలవారీగా రద్దు చేసి వాటి స్థానంలో ఆర్టీసీ బస్సులను వేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీయే ప్రభుత్వ ఆధ్వర్యంలో నేరుగా నడపాలని కోరారు. డిపో కార్యదర్శి ఎ.చంద్రయ్య మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. డిపో అధ్యక్షుడు సి.హెచ్.వెంకటరావు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో డిపో గౌరవాధ్యక్షుడు కె.ఆర్.కుమార్, ఉపాధ్యక్షుడు జి.ఎస్.అప్పడు, సహాయకార్యదర్శులు ఎస్.ఆర్.బాబు, బి.ఎస్.రావు, కోశాధికారి పి.వి.రావు తదితరులు పాల్గొన్నారు.

# కూలి రేట్లు ఒప్పందం ప్రకారం అమలు చేయాలి

## మక్కువ కళాసీల సంఘం డిమాండ్



**మక్కువ, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన బక్కువలో మక్కువలో వివిధ వాణిజ్య సంస్థల్లో కూలీలుగా పని చేస్తున్న కళాసీల రేటను ఒప్పందం ప్రకారంగా పెంచాలని కళాశీల సంఘం డిమాండ్ చేసింది. మక్కువలో గురువారం కళాశీల సంఘం అధ్యక్షుడు బి.గౌరునాయుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మక్కువలో పనిచేస్తున్న కళాసీ లు హాజరు అయ్యారు. వీరి సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 26న నిరసన కార్యక్రమానికి అందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు కళాసి కలస పన్నే అమ్ముకొని నమ్ముకొని తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని ప్రస్తుత రేట్లు అనుగుణంగా కలాసి కూళ్లు పెంచాలని వారు డిమాండ్ చేశారు. కళాసిలకు ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయ సహకారాలు అందడ ము లేదని వారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి కళాసీల ఏజ్ బోర్డు ప్రకారం కళాసీల కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు.

# అన్నవరం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఇస్రో శాస్త్రవేత్త



**పాలకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
పాలకొండ మండలం అన్నవరం ప్రాథమిక పాఠశాలను ఇస్రో శాస్త్రవేత్త పి.రాజీవ్ సందర్శించారు. గురువారం మొట్టమొదటి సారిగా పాలకొండ వచ్చిన సందర్భంగా చిన్నారులతో తన అనుభవాలను పంచుకునేందుకు రావడంతో అక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బివిరమణ, ఉపాధ్యాయులు అనురాధ, వై ఉమాకుమారిలతో కలసి విద్యార్థులతో మమేకం చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా ఎదగాలంటే ఓపిక, కృషి, పట్టుదల వుండాలన్నారు. పిల్లలు అడిగిన ప్రశ్నలకు సవివరంగా సమాధానాలు అందించారు అకాశంలో రాకెట్లు ఎలా వెల్లాయి, ఏ గ్రహంలోనైనా మనం జీవించవచ్చా, తదితర ప్రశ్నలకు బదులిచ్చారు.

# ఉద్దవోలు పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



**విజయనగరం, డిసెంబరు 22 ప్రభాతవార్త :**
తెర్లాం మండలం ఉద్దవోలు ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయుడు డివి సంగమేశ్వరరావు ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్దులతో ప్రతిష్టాత్మక 1729 అంకె రూపాన్ని తీర్చిదిద్దారు. వేడుకల్లో భాగంగా హెచ్ఎం సంగమేశ్వరరావు '1729' అంకె ఆవశ్యకతను వివరించారు.శ్రీనివాస రామనుజన్ తన మేధోసంపత్తితో రెండు వేర్వేరు మార్గాల్లో రెండు ఘనాల మొత్తంగా వ్యక్తీకరించదగిన అతి చిన్న సంఖ్య 1729 అని ప్రయోగాత్మకంగా నిరూపించి అందర్ని ఆశ్చర్యపరిచారని విద్యార్దులకు వివరించారు. ప్రపంచ గణిత మేధావిగా శ్రీనివాస రామానుజన్ కీర్తించబడ్డారని ఆయన వివరించారు. ఆయన రూపొందించిన ఎన్నో సిద్ధాంతాలను అధ్యయనం చేసి ప్రపంచ మేధావులు సైతం ఆశ్చర్యపోయారని హెచ్ఎం సంగమేశ్వరరావు వివరించారు. ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్ చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. ఎవిద్యార్దులు క్రమశిక్షణతో పాటు చదువులో అంకిత భావం,పట్టుదలతో లక్ష్య సాధనకు కృషిచేయాలని అన్నారు.జీవితానికి పాఠశాల విద్య తొలిమెట్టు అని సంగమేశ్వరరావు పేర్కొన్నారు. ఉత్తమ విద్యార్దులకు, విజేతలకు మాత్రమే సమాజంలో ఆదరణ,గుర్తింపు ఉంటాయన్న విషయాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుంకరి కుమారి ఆధ్వర్యంలో విద్యార్దులతో 1729 ఆకృతిని నిర్మించారు.గణిత దినోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

# దళిత పులి పీవీ రావుకి ఘన నివాళులు




**విజయనగరం (ప్రభాత వార్త) :**
షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ వాదుల పాలిట సింహస్వప్నం, దళిత పులి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాలమహానాడు వ్యవ స్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పీవీరావుకి అంబే ద్కర్ ఇండియా మిషన్(ఏఐఎం) విజయ నగరం జిల్లా కమిటీ ఘన నివాళులు అర్పించింది. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక భవనంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఏఐఎం సభ్యులు ఎస్సీల ఐక్యత కోసం పీవీ రావు చేసిన సేవలను, పోరాటాన్ని శ్లాఘించారు. ఎస్సీలందరూ కలిసే ఉండాలని పీవీ రావు చేసే ప్రయత్నంలో ఆయన తన ఉద్యో గాన్ని, ప్రాణాలను సైతం కోల్పోయారని గుర్తు చేసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. పీవీ రావు అమర్ రహే అంటూ ఈ సందర్భంగా వారంతా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జోనల్ ఇన్‌ఛార్జి ఎం.అప్పారావు, రాష్ట్ర నాయకులు బి.వి.రమణ, ప్రధాన కార్యదర్శి దాన రాంబాబు జిల్లా కోకన్వీనర్ దండాసి జగదీష్, లోపింటి రామనాథం, మామిడి రవిశంకర్, అర్బన్ కన్వీనర్ సొంత్యాన అప్పారావు, కోకన్వీనర్లు గుల్లపాటి మోహన్ కుమార్, మల్లవరపు రవి, నేతల చక్రవర్తి, గుడివాడ శ్రీనివాసరావు, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెలగాన దేవదాసు, జిల్లా మాలమహానాడు నాయకులు గండిపిల్లి సింహాచలం, తెలుగు రాంబాబు, వి.సూర్య నారాయణ, చందక నూకరాజు, సమతా సైనిక్ దళ్ నాయకులు డాక్టర్ ఎస్.అంబేద్కర్ అశోక్, అదపాక సూరిబాబు, సీనియర్ దళిత నాయకులు గంటాన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సంగాంలో సర్పంచ్ ఆధ్వర్యంలో వేడుకలు

**వంగర, డిసెంబర్ 21 ప్రభాతవార్త :**
వంగర మండలం సంగాం గ్రామంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడులను బుధవారం ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఇందులో భాగంగా సంగాం గ్రామ సర్పంచ్ గేదెల వెంకటినాయుడు ,విజయనగరం జిల్లా ఆర్.ఎం.పి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఉగిరి ముత్యాలరావు కేక్ కట్ చేసి అందరకీ స్వీట్స్ పంచడం జరిగింది, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## బాబు పర్యటన కోసం ఏర్పాటు చేసిన

# ఫ్లెక్సీలను చించేసిన దుండగులు



**బొబ్బిలి (ప్రభాత వార్త) :**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం నుంచి మూడు రోజుల పాటు విజయనగరం జిల్లాలో పర్యటించను న్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్య క్రమంలో భాగంగా మొదటి రోజు రాజాం నియోజకవర్గానికి ఆయన రానున్నారు. రెండో రోజు బొబ్బిలి, మూడో రోజు విజయనగరం నియోజకవర్గంలో పర్యటిస్తారు. కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున తరల వచ్చేలా టీడీపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. చంద్రబాబు ఈనెల 23న బొబ్బిలి పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని దుండగులు బుధవారం రాత్రి చించివేశారు. ప్రస్తుతం ఈ ఘటన వివాదాస్పదంగా మారింది. బొబ్బిలి పట్టణ పరిధిలోని గొల్లపల్లి బైపాస్ రోడ్డు జంక్షన్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించేశారు. దీనిపై టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే సీసీటీవీ ఫుటేజీలను సేకరించి పరిశీలిస్తున్నట్లు సీఐ నాగేశ్వరరావు తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# వాడి వేడిగా మండల సర్వ సభ్య సమావేశం

## పలు శాఖల అధికారుల పనితీరుపై మండిపడిన ఎంపీపీ



**కురుపాం (ప్రభాతవర్త) :**
మండలంలో పలు శాఖల అధికారులు పనితీరు బాగుగా లేదని ఇప్పటికైనా మరక పోతే జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేయవలసి వస్తుందని మండలాధ్యక్షురాలు శెట్టి పద్మావతి అన్నారు. గురువారం కురుపాం మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ పద్మా వతి ఆధ్వర్యంలో వెలుగుకార్యాలయం సమావేశ హల్ లో జరిగింది.ముఖ్యంగా సభ్యులు వైద్య విద్య, వ్యవసాయ శాఖల పై చర్చ జరిగినప్పుడు అధికారులు పనితీరుపై సభ్యలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారిపని తీరుపై మండి పడ్డారు. అవసరం వచ్చినప్పుడు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తారు ప్రజా ప్రతినిధి లేక్ సమాధానం చెప్పారు. మరి రైతుల పరిస్థితి ఏమిటని అన్నారు. ఇప్పటి వరకు టర్బన్ లేవు, గోనె సంచులు లేవు ఎలా ధాన్యం కొనుగోలు చేస్తారు. ఇలానే పరిస్థితి ఉంటే కలెక్టర్‌కు పిర్యాదు చేస్తానన్నారు. ఎఎంసి చైర్మన్ వెంకటరావు మాట్లాడుతూ మీ పని తీరు బాగుగా లేదు ఇప్పటికైనా మారండి అని వ్యవసాయ అధికారికి అన్నారు. పలువురు ఎంపీటీసీలు, సర్పంచు లఆయన పనితీరును ఎండకట్టేరు. అలాగే మొండెంకళ్లు నీలకంఠపురం, కురుపాం, పిహెచ్‌సిల ప్రతిచిన్న రోగంతో రోగివస్తే రెఫర్ చేస్తున్నారని, పలువురు సభ్యుల తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివరమయ్యా, తశీల్దార్ రమేష్, జడ్పీటీసీ గొర్లి సుజాత, జిల్లా పరిషత్ కోఅప్షన్ సభ్యులు, వైస్ ఎంపీపీ అన్నాజీరావు, రంగారావు ఎఎంసి చైర్మన్ వెంకటరావు, పలుసేకల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# శంబర ఉత్సవ ఏర్పాట్లు పక్కాగా చేయాలి



**పార్వతీపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**
శంబర ఉత్సవ ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారి కె.హేమలత అన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే జనవరి 23 నుండి 25వ తేదీ వరకూ మక్కువ మండలం శంబర గ్రామంలో పోలమాంబ అమ్మవారి జాతర ఉత్సవాలు జరుగుతాయన్నారు. మారు జాతర 31వ తేదీన జరుగుతుందని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆమె పేర్కొన్నారు. క్యూ లైనులలో వచ్చు భక్తులకు త్రాగునీరు, చంటి పిల్లలకు పాలు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. గుడి ఎదురుగా ఉన్న కాలువను మరమ్మతులు చేసి, దానిపై పలకలు ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లు శుభ్ర పరచి, బ్లీచింగ్ వేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు ఆదేశించారు. లైటింగ్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ తాత్కాలిక ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. తాత్కాలిక ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు కోసం దేవాదాయశాఖ నుండి రూ.30 వేల డి.డిని విద్యుత్ శాఖకు చెల్లించాలని దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశించారు. 5 కె.వి. కెపాసిటీ గల 5 జనరేటర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. రెండు జనరేటర్లు చదురుగుడి వద్ద, ఒకటి వనం గుడి వద్ద, ఒకటి బస్ స్టాప్ వద్ద, ఒకటి హై స్కూల్ వద్ద ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ దీపాలు, సీరి పార్వతీపురం, సాలూరు అగ్నిమాపక కేంద్రాల నుండి అగ్నిమాపక శకటాలను అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. దేవస్థానం నుండి షామియానాలు, మైకులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలని చెప్పారు. జాతరలో ప్రధానమైన సిరిమానోత్సవమునకు వాహనంను స్థానికముగా ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు తెలిపారు. ఆర్.టి.సి.బస్సులను నిరంతరాయంగా నడపాలని ఆర్.టి.సి. డిపో మేనేజర్ కు సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ఎ.సుభాష్, జిల్లా దేవా దాయశాఖ అధికారి కె.ఎల్.సుధారాణి, శంబర ఉత్సవ కమిటీ ఛైర్మన్ పి.దాలినాయుడు, కార్య నిర్వాహణ అధికారి వి.రాధాకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ జిడిఎస్ సమస్యలు పరిష్కరించాలి

## – ఢిల్లీ కేంద్రమంత్రిని కలిసిన యూనియన్ నాయకులు



**వీరఘట్టం, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
పోస్టల్ శాఖలో పనిచేస్తున్న జిడిఎస్‌ల సుదీర్ఘమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఢిల్లీలోని రైల్ భవన్‌లో కమ్యూనికేషన్ మరియు రైల్వే కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జిడిఎస్‌లకు 8 గంటలు పని గంటలు కల్పించాలని, మెడికల్ సదుపాయం కల్పించాలని, వీరికి పోస్టల్ అసిస్టెంట్స్, సార్టింగ్ అసిస్టెంట్ పరీక్షలలో ఖచ్చితమైన కోటా కల్పించాలని జిడిఎస్‌లకు గ్రాట్యూటీ గరిష్టపరిమితిని 5 లక్షలకు పెంచాలని వారు కోరుతూ మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే 8 గంటలు మించి పని చేస్తున్నారు అలా కాకుండా అందరికీ 8 గంటలే పని ఉండేలా చూడాలని, మూడు లక్షలు జిడిఎస్‌లకు తక్షణమే ఖచ్చితమైన హెల్త్ స్కీంను అమలు చేయాలని కోరారు. ఇందుకు కేంద్ర మంత్రి స్పందిస్తూ పార్లమెంట్ సెషన్ పూర్తి అయిన తర్వాత జిడిఎస్‌లకు చేయవల్సిన సహాయ సహకారాలన్నీ తప్పకుండా చేస్తానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. బిజెపి ఎమ్మెల్సీ పివిఎస్ మాధవర్ తమకు గుర్తించి మంత్రిని కలిసే అవకాశం ఇప్పించారని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో రణస్థలం శ్రీనివాసరావుతో పాటు వారి టీం వాసిరెడ్డి శివాజీ, సిహెచ్ లక్ష్మినారాయణ, వై.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. మెమోరాండం రూపకల్పన గావించిన డి.కిషన్‌రావు, ఎం.బి.గురుదాస్‌లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఓజెటి జాబ్ ట్రైనింగ్




**వీరఘట్టం, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఓజెటి జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం కళాశాలలో వృత్తివిద్యా కోర్సులలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా గ్రూపుల అధ్యాపకులు వివిధ విభాగాలకు తీసుకు వెళ్లి స్వయంగా తర్ఫీదు ఇస్తున్నారు. సిజిటి, ఓఎస్ ఇడబ్ల్యుసి గ్రూపులలో చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వారికి శిక్షణను అందిస్తున్నారు. దీని కారణంగా ఆయా వృత్తి విద్యా కోర్సులలో రాణించి భవిష్యత్తులో వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ జాబ్ ట్రైనింగ్ ఎంతగానో ఉపయోగ పడుతుంది. ప్రిన్సిపాల్ పి.శంకర రావు సూచనలతో అధ్యాపకులు ఎం.కమలకుమారి, వి.ఈశ్వర రావు, ఎ.శ్రీనివాసరావులు ప్రత్యేకంగా వారికి శిక్షణ అందిస్తున్నారు.

## హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

కొత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త



హెల్మెట్ ధరించకుండా ప్రధాన రహదారి మార్గాల్లో వాహనాలు నడిపితే వాహన చోదకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని స్థానిక ఎస్సై మురపాక గోవింద అన్నారు. గురువారం అలికాం-బత్తిలి ప్రధాన రహదారి మార్గంలోని గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ వద్ద ఉదయం నుంచే కొత్తూరు ఎస్సై ఎం.గోవింద తన సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రధాన రహదారి మార్గాల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాహన తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపరాదన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపరాదన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలతో రోడ్లపై కనిపిస్తే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాక తప్పదని హెచ్చరికలు జారీ చేశారు. మహిళలు కూడా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకమన్న సంగతిని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. హెల్మెట్ వాహన పత్రాలు లేకుండా ప్రయాణాలు చేయకూడదన్నారు. ప్రధానంగా నిషేధిత సరుకులు అక్రమ రవాణా చేసిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అలాగే వాహనాలపై పెనాల్టీ బకాయిలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన మహిళలకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వెంట సిబ్బంది కూడా ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కొత్తూరు వైస్ ఎంపీపీ 'లోతుగెడ్డ'

కొత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఇటీవల మండలంలో మరణించిన పలువురి కుటుంబాలను స్థానిక మండల ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు గురువారం సందర్శించారు. ఈ మేరకు ఆయన కొత్తూరు మండలం ఉప్పరపేట గ్రామ వాస్తవ్యులు మొగిలి అప్పన్న అల్లుడు సాసుపల్లి పకీర్‌నాయుడు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధ పడుతూ మరణించారు. అలాగే మండలం సోమరాజుపురం గ్రామానికి చెందిన స్వర్గీయ వాన నారాయణ అప్పలనాయుడు రెండవ కుమారుడు వాన భాస్కరరావు ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా మరణించారు. వీరితో పాటు పొన్నుటూరు గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ దోల కేశవ రెండ కుమారుడు దోల కృష్ణారావు హఠాన్మరణం చెందడంతో ఆయా కుటుంబాలను వైస్ ఎంపిపి లోతుగడ్డె తన అనచరులతో కలిసి పరామర్శించి జరిగిన ఘటనల పట్ల చింతిస్తూ కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వైస్ ఎంపిపి తులసీ వరప్రసాదరావు వెంట కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ కొయిలాపు సంజీవరావు, మాకవరం ఎంపిటిసి చీకటి వీర్రాజు, వాన సర్వేశ్వరరావు, పొన్నుటూరు సర్పంచ్ ప్రతినిధి ఎద్దు సంతోష్, దోల గాంధీతో పాటు స్థానిక పెద్దలు, మాజీ విశ్రాంత విఆర్వో బలగ అప్పారావు, అందరపు వెంకటరమణ, దోల లోకేష్, దోల వసంతరావు, పొత్తరకొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. త్తూరు 2:

## ఘనంగా గేదెల చైతన్య జన్మదిన వేడుకలు

మెళియాపుట్టి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా జనసేన నాయకులు, పాతపట్నం నియోజకవర్గం ఇన్‌చార్జ్ గేదెల చైతన్య జన్మదిన వేడుకలు మెళియాపుట్టి మండల జనసేన నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక శ్రీరాధాగోవిందస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కీర్తి కేక్ కట్ చేసి ఈ సందర్భంగా డొక్కా బాలరాజు మాట్లాడుతూ చైతన్య సారథ్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకై కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు దుక్కబాలరాజు, సవర రామ్మూర్తి, లక్ష్మీపురం కిరణ్‌కుమార్, పత్తి మణికంఠ, సవర ఈశ్వర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గీతం కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలు

శ్రీకాకుళం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



గీతం డిగ్రీ కళాశాలలో ప్రముఖ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.రమేష్ అధ్యక్షతన జరిగిన గణిత దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేశారు. కళాశాల ప్రిన్సిపాల్ గణిత దినోత్సవ ప్రాముఖ్యతను గురించి ఉపన్యాసం ద్వారా విద్యార్థులకు తెలిపారు. అలాగే ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎ.లక్ష్మణరావు శ్రీనివాస రామానుజన్ బాల్యం, తన గణితంపై ఆయనకున్న ఆసక్తి, ఆయన జీవిత సంఘటనలను గురించి ఉపన్యాసం ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. అలాగే కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శ్రీనివాస రామానుజం గురించి కవిత ద్వారా, పాటలు ద్వారా, చిత్రప్రదర్శనల ద్వారా అలరించారు. శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం పరిధిలో గల వివిధ కళాశాలల విద్యార్థులకు గణిత దినోత్సవంపై టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో చైతన్య కోపరేటివ్ జూనియర్ కళాశాల విద్యార్థిని సిహెచ్.గంగోత్రి ప్రథమ బహుమతి (రూ.1500లు, మెమెంటో, ప్రశంసాపత్రం), ద్వితీయ బహుమతి కె.రోహిణి (ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) (రూ.1000లు, మెమెంటో, ప్రశంసాపత్రం), తృతీయ బహుమతి ఎ.యమున ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) (రూ.500లు, మెమెంటో, ప్రశంసాపత్రం) కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

సంతబొమ్మాళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలోని పలు పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. దండుగోపాలపురం ఉన్నత పాఠశాలలో తొలుత రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితావధానం, గణితంపై క్విజ్, శ్రీనివాస రామానుజన్‌పై వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 248 విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య మాట్లాడుతూ గణితం అన్ని సబ్జెక్టుకి మూలమని ప్రతి ఒక్కరి జీవితం గణితంపై ఆధారపడి ఉందన్నారు. గణితం విద్యార్థుల్లో వివేచనశక్తి తార్కిక భావనలను పెంపొందిస్తుందని తెలిపారు. గణితంలో రాణించిన విద్యార్థి మిగతా విషయాల్లో తప్పకుండా రాణిస్తారని తెలిపారు. శ్రీనివాస రామానుజన్ ప్రపంచ ప్రఖ్యాత గణిత మేధావి అని, గణితంలో ఎన్నో ఆవిష్కరణలు చేశారని, మన దేశ పేరు ప్రఖ్యాతలు ప్రపంచానికి తెలియజేశారని కొనియాడారు. అనంతరం విద్యార్థినిలు భూమిక, గాయత్రి, శ్యామల, హేమని, దీక్షితలతో కూడిన బృందం గణిత గీతమునకు చక్కని నాట్య ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే మరువాడ, సీతానగరం పాఠశాలలో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్మన్ సూరాడ దాసురాజు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, భవానీ, లక్ష్మి చంద్రశేఖర్, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమాకుమారి, చిన్నారావు, రాము, నాగలక్ష్మి, మార్కండేయులు, సిఆర్‌పి గిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారుల చట్టాన్ని వినియోగించుకోవాలి

హిరమండలం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



వినియోగదారుల చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని వినియోగదారుల సంఘం అధ్యఉడు అంధవరపు వెంకట సురేష్ సూచించారు. గురువారం మండల కేంద్రం స్థానిక కెజిబివిలో జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని అవగాహన చట్టంపై విద్యార్థులకు తెలియజేశారు. ఈ మేరకు కల్తీ వస్తువలు కొనుగోలు చేయవద్దని, వ్యాపారులు మోసగిస్తే తక్షణమే వినియోగదారుల చట్టాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణవేణి, ఉపాధ్యాయసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాతపట్నం నుంచి నేను సైతం పోటీలో ఉంటా

పాతపట్నం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



గత దశాబ్దాల కాలం నుంచి పాతపట్నం నియోజకవర్గం నుంచి కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాలు, స్థానికేతరులు, ఎమ్మెల్యేలు అవుతుండడంతో పాతపట్నం సమస్యలు పట్టకుండా నియోజకవర్గ అభివృద్ధి నిర్వీర్యమైన నేపథ్యంలో కొత్తూరు మండలం ఉపాధ్యక్షులు వైసీపీ పార్టీకి చెందిన లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు, స్థానిక బుయ్యాల చిట్టిబాబు బంగ్లా నందు గురువారం పాతపట్నం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా ప్రయత్నిస్తున్నానని తెలిపారు. టిక్కెట్ రాకపోయినా రెబల్ అభ్యర్థిగా ఉంటానని స్పష్టం చేశారు. కుటుంబ వారసత్వ రాజకీయాలను స్థానికేతరులను చెక్ పెడదాం సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వ్యక్తిగా, న్యాయవాదిగా ప్రజలకు న్యాయం చేయడానికి నియోజకవర్గంలో అపరిష్కృతంగా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని, నేనున్నానని నేనుంటానని తులసి వరప్రసాదరావు తెలిపారు. ఆయనతో పాటు పాతపట్నం మండలం సీనియర్ నాయకులు గంగు వాసుదేవరావు, మాజీ సర్పంచ్ సీనియర్ నేతలు మజ్జి భుజంగరావు, రేగటి షన్ముఖరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్య బెల్లం తయారీ

ఆమదాలవలస, డిసెంబర్ 21 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం నిమ్మతొర్లువాడ గ్రామంలో ప్రకృతి సేద్యం చేసిన చెరుకు రైతుల బెల్లం తయారీ విధానాలను జిల్లాప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్ట్ మేనేజర్ రేవతి పరిశీలించారు. పూర్తిగా బెల్లం తయారీ విధానంలో ఎటువంటి ఎరువులు అలాగే బెల్లంలో ఏ విధమైన ఇతర రసాయనాలను కలపకుండా స్వచ్ఛమైన సహజసిద్ధంగా తయారు చేసిన ఈ బెల్లాన్ని స్వయంగా శ్రీశ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వాళ్లు మార్కెట్ ధర కంటే 15 శాతం అదనంగా ఇచ్చి తీసుకు వెళ్తారని ఇంకా భవిష్యత్తులో మున్ముందు చేపేనపేట మరియు నిమ్మతొర్లువాడ గ్రామాల్లో ప్రకృతి సేద్యాన్ని ఇంకా ఎక్కువ మంది రైతులతో విస్తరింప జేసి ఈ యొక్క బెల్లాన్ని మార్కెట్‌లో రైతులు గిట్టుబాటు ధర వస్తుందని దీని వలన రైతులకు ఆదాయం అనేది ఎక్కువగా వస్తుందని, రైతులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు జెడ్పీహెచ్ స్కూల్ పిల్లలు మరియు టీచర్స్ అలాగే కెవికె భాగ్యలక్ష్మి, కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## సోచ్‌లో రెడ్ డాట్ సేల్ ప్రారంభం

సరుబుజ్జిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

పండుగలు సందర్భంగా సోచ్ రెడ్ డాట్‌సేల్ సోచ్ స్టోర్ల వద్ద, ఆన్‌లైన్‌లో అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఈ సేల్‌లో భాగంగా ఆకర్షణీయమైన రీతిలో 50శాతం వరకు రాయితీని విస్తృతశ్రేణిలో చీరలు, సల్వార్‌సూట్లు, కుర్తీలు, టునిక్స్ డ్రెస్ మెటీరియల్స్‌పై పొందవచ్చు. వివాహ పండుగల సీజన్ కోసం సోచ్‌రెడ్ డాట్ సేల్ ఇప్పుడు ప్రత్యేకమైన రాయితీలను సైతం అందిస్తుంది. విస్తృతశ్రేణి ఉత్పత్తులపై ప్రత్యేకమైన రాయితీలను అందించడంతో పాటుగా ఈ వేడుకలను మరింత అందంగా, ప్రత్యేకంగా మలుచుకునేందుకు అనువుగా అద్భుతమైన డీల్స్‌ను అందిస్తుంది. అత్యుత్తమ ఎథ్నిక్‌వేర్‌ను అద్భుతమైన ఆఫర్లు ధరల వల్ల పొందవచ్చు. సోచ్‌రెడ్ డాట్ సేల్‌లో విభిన్నమైన రంగులలో కాటన్ చందేరీ కుర్తీలు సైతం లభిస్తాయి. ఆకర్షణీయమైన డిజైన్లలో సల్వార్‌సూట్లు ఉండడంతో పాటుగా డిస్కౌంట్‌లో లభిస్తున్న చీరలు సైతం వైవిధ్యంగా ఉంటాయి. కాటన్, సిల్క్, జార్జెట్, టిష్యూ, నెట్‌శ్రేణి నుంచి మీరు ఎంచుకోవచ్చు.

## ప్రజాప్రతినిధులుతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సిఐ

సంతబొమ్మాళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి, నౌపడ పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం టెక్కలి సీఐ సూర్యచంద్రమౌళి ఆధ్వర్యంలో మండలంలోని ప్రజాప్రతినిధులుతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు మీ సహకారం ఉండాలని సిఐ కోరారు. రానున్న సంక్రాంతిలో ఎటువంటి అల్లర్లు జరగకుండా, పేకాట, కోడిపందాలు జరగకుండా చూడాలని వారికి సూచించారు. ఎక్కడైనా జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఎటువంటి పెండింగ్ కేసులు, లాఅండ్ ఆర్డర్ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలని కోరారు. అలాగే తమ తమ గ్రామాల్లో ఎక్కడైనా ప్రమాదాలు జరుగుతుంటే స్పీడ్ బ్రేకర్లు వేసేందుకు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎక్కువగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుంటామని తెలిపారు. అర్హులై ఉండి డ్రైవింగ్ లైసెన్స్ లేని వారి పేర్లను గ్రామాల వారీగా సర్పంచ్‌లు నమోదు చేసితయారు చేసిన లిస్టును సంతబొమ్మాళి నౌపడ పోలీస్‌స్టేషన్ సిబ్బందికి అందిస్తే డ్రైవింగ్ లైసెన్స్ కోసం మెగా క్యాంపు ఏర్పాటు చేస్తామని అన్నారు. త్వరలో ప్రతి గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అందుకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి, నౌపడ ఎస్సైలు మధుసూదనరావు, షేక్ మహమ్మద్ ఆలీ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైస్ సర్పంచ్‌లు, సంతబొమ్మాళి, నౌపడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం

సోంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త



జింకిభద్ర మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసి అనంతరం గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పాఠశాలలో నిర్వహించిన గణిత ఎగ్జిబిషన్ పరిశీలించి తర్వాత గణిత ఉపాధ్యాయులైన వేణుగోపాల్ బెహరాను సాలువతో సత్కరించిన సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు నిమ్మన దాసు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసుతో పాటు జింకిభద్ర సర్పంచ్ తామాడ పద్మావతి శేఖర్, వైస్ సర్పంచ్ సాహుకారి జాని, లక్ష్మీనారాయణ మాస్టారు, లక్ష్మణరావు, బత్తుల షన్ముఖరావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై అవగాహన

మెళియాపుట్టి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

శేఖరాపురం గ్రామంలో రైతులకు ధాన్యం కొనుగోలుపైన అవగాహన కార్యక్రమంలో రైతు సోదరులు ధాన్యాన్ని 17శాతం వచ్చేవరకు ఆరబెట్టుకోవాలని డీలర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముదుగు ధాన్యాన్ని ఫార్మర్స్ అందరూ టెస్టులు చేయించుకుని పిపిసి స్టాప్ రైతు కల్లాల దగ్గరికి వచ్చి టెస్టులు చేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరోజిని, ఎంఎఓ దానకర్ణుడు, జయలక్ష్మి, ఆర్ఐ అన్నాజీ, సర్పంచ్ గణేష్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం

సోంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త



సోంపేట మండలం మామిడిపల్లి గ్రామ పంచాయతీ రాజాం గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పాఠశాలలో నిర్వహించిన గణిత ఎగ్జిబిషన్ పరిశీలించి అనంతరం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్‌ను పంపిణీ చేసి అనంతరం తారురోడ్డు పనులను పరిశీలించిన ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు. కార్యక్రమంలో ఎంపిపితో పాటు మామిడిపల్లి ఎంపిటిసి దున్న మాధవరావు, సర్పంచ్ శేషగిరి, గొల్లగండి ఎంపిటిసి మద్దు ఈశ్వరరావు, దున్న దుర్యోధన, తాతారావు, కె.శ్రీను, నాని, సూర్యనారాయణ, మోహనరావు, ప్రిన్సిపాల్ టి.కాంతమ్మ, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జగనన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు

కొత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరులో ముఖ్యమంత్రి జగనన్న ప్రతి కార్యకర్తకు నేతలకు స్వచ్ఛందంగా విచ్చేసిన ప్రజానీకానికి కొత్తూరు వైకాపా మండల కమిటీ పొలిట్ బ్యూరో సభ్యులు సంయుక్తంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు పిఎసిఎస్ అధ్యక్షులు ఎఎంసి చైర్‌పర్సన్ ప్రతినిధి సారిపల్లి ప్రసాదరావు చింతాడ సూర్యనారాయణ, గోగుల వరప్రసాదరావునాయుడు నేతృత్వంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీరంతా మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పారదర్శక పాలనలో పార్టీలకతీతంగా పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. అలాగే రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి పోటీ పడుతున్నాయన్నారు. రాష్ట్రంలో జగనన్న పాలన చూసి దేశంలోని మిగిలిన రాష్ట్రాలు విస్తు పోతున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని, అమలు కాని పథకాలు రాష్ట్రంలో పరుగులు పెడుతున్నాయన్నారు. అటువంటి ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలకు స్వచ్ఛందంగా ప్రజలు పోటెత్తడం విశేషం. పుట్టినరోజు వేడుకలకు పోటెత్తిన ప్రతి ఒక్కరికీ మీడియా సమావేశం ద్వారా మండల కమిటీ సభ్యులతో పాటు వైకాపా కీలక నేతలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దీంతో పాటు కొత్తూరులో జరిగిన జగనన్న జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురు పేదలకు దుప్పట్లు, భోజన ప్యాకెట్లు పంచడంతో పాటు ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతికి మండల వైకాపా నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎస్.ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఎఎంసి ప్రతినిధి గోగుల వరప్రసాదరావునాయుడు, పార్టీ మండల ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు పెదకోట సాధుబాబు, పారాపురం ఎంపిటిసి వి.లక్ష్మినారాయణ, బమ్మిడి మాజీ సర్పంచ్ బి.రామకృష్ణ, ఒంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, తోట కిరణ్‌కుమార్, లోతుగెడ్డ తిరుపతిరావు, పసుపురెడ్డి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ ఫణేంద్రకుమార్‌కు ఘన సత్కారం

కోటబొమ్మాళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి మరియు జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకుని ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్‌కు సిబ్బంది శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఈయన గణిత బోధకులుగా పని చేయడం వలన ఈ సత్కారం ఈయనకు దక్కింది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎస్.రాజేశ్వరమ్మ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టు, ఓఎస్‌లు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనస్వాగతం



రణస్థలం, డిసెంబరు 12ప్రభాతవార్త

విజయనగరం జిల్లా రాజాం పర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు గురువారం మండల కేంద్రం రామతీర్థాలు జంక్షన్ వద్ద పొందూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,తెదేపా సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా చంద్రబాబు అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు, మహిళలకు అభివాదం చేశారు.

## నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రణస్థలం, డిసెంబరు 12ప్రభాతవార్త



ఫార్మా రంగంలో యువత ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పైడిభీమవరంఅరబిందో ఫార్మా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కార్పోరేట్ హెచ్‌ఆర్ యుఎన్‌బి రాజు తెలిపారు. అరబిందో ఫార్మా కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా పైడిభీమవరం పరిసర ప్రాంతాల్లో బిఎస్సీ, ఎమ్మెస్సీ చదివిన విద్యార్థుల భవిష్యత్‌ను దృష్ట్యా గత ఏడేళ్ల క్రితం వరిశాం వద్ద నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఇటీవల 4నెలలు శిక్షణ పొందిన అభ్యర్థులకు గురువారం ఆయన ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా రంగానికి సంబందించిన అనేక మంది నిపుణులతోవృత్తిపరమైన శిక్షణను ఇప్పించడంతో పాటు అనేక ఇతర మౌళికాంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. గత ఏడేళ్లుగా ఎంతో మంది యుతలకు శిక్షణ ఇచ్చి వారి అభ్యున్నతికి అరబిందో ఫార్మా దోహదపడిందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 50మంది అభ్యర్థులకు అరబిందో ఫార్మాలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఉన్నటువంటి అవకాశాలను పరిశీలిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ క్వాలిటీ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రమాశ్రీనివాస్, సంస్థ ప్రతినిధులు వి మనోహర్‌రెడ్డి, కె కమలాకర్‌రెడ్డి, సుహాస్‌రామ్, మెట్టు శ్రీనివాసన్, పి తిరుమలరావు, వై శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



జాతీయ గణిత దినోత్సవ వేడుకలు అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో రాష్ట్ర ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ కార్యదర్శి, స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి 125వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గణిత ఉపాధ్యాయుడు పటాన శంకర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్, కెసిపూరి, సురేఖ, సునీత, పద్మజ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకల్లో భాగంగా 8 నుంచి 11 తరగతుల విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ఎట ప్రేమ్‌ఖాన్, ప్రిన్సిపాల్ ఐబి పండా, మేనేజర్ ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో గణిత దినోత్సవం సందర్భంగా గణిత మారథన్ మరియు క్విజ్ పోటీలను ప్రిన్సిపాల్ గేదెల కన్నంనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. 1729 ఆకృతిలో విద్యార్థులు కూర్చుని అవగాహన కల్పించారు. జ్ఞాపకశక్తి పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం వై.లత, ఉపాధ్యాయులు దేవరాజు తదితరులు పాల్గొన్నారు. రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ రోబిన్‌కుమార్ పాడి, అధ్యాపకులు రామకృష్ణ, గణపతి, దుర్యోధన, సంతోష్‌కుమార్, శివకుమార్, నాగేశ్వరరావు, దేవరాజు, ఈశ్వరరావు, బృందావనం, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన గణిత దినోత్సవ వేడుకల్లో హెచ్‌ఎం కె.శేషగిరిరావు, ఉపాధ్యాయులు నరేంద్రనాథ్ పట్నాయక్, రాణి బెహరా, మీనాకుమారి, మినూచంద్ర, కృష్ణారావు, దేవకి, లక్ష్మీకాంత్, వాణి, అమరేంద్ర, భర్త సావిత్రి, పాపారావు, రాణి గౌడో, ప్రశాంత్ లిమాయి, రామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిరాజ్ జన్మదిన వేడుకలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ ఆవరణలో చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆదిరెడ్డి, నీలాపులక్ష్మి, టెంక లక్ష్మి, సుగ్గు ప్రేమ్‌కుమార్, మధుమూర్తి, నీలాపు ఢిల్లీ, లోకేశ్వరరెడ్డి, శేఖర్, లోకేష్, ప్రకాష్ పట్నాయక్, రాంజీ, తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎఎంసి చైర్మన్ చాట్ల సుజాత, చాట్ల లోహిదాసు, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, తదితరులు సాయిరాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలకృష్ణాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్, 6వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి పరపటి కోటిరెడ్డి, కిరణ్‌బెహరా ఇతర కంద్రవీధి మత్స్యకారులతో వెళ్లి సాయిరాజ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, కంచిలి ఎంపిపి పైల దేవదాసురెడ్డి, వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి, వజ్జ మృత్యుంజయరావు, గుమ్మడి రాందాసు, ఉప్పాడ రాజారెడ్డి, పిట్ట మామయ్య, బదకల మోహన్‌దాస్, పలికల జయరాం తదితరులు పాల్గొన్నారు. కేదారిపురం మండల పరిషత్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్‌లను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ పంపిణీ చేశారు.

## చంద్రబాబు పర్యటనకు తరలిన తెలుగు తమ్ముళ్లు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మూడు రోజుల పాటు శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాల్లో నిర్వహించనున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా స్థానిక తెలుగుదేశం నాయకులు స్వాగతం పలికారు. రాజాంలో పాల్గొననున్న సభకు ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆధ్వర్యంలో జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి ఆశి లీలారాణి, సాడి సహదేవరెడ్డి, లోపింటి పద్మనాభం, సీపాన వెంకటరమణ, మణిచంద్రప్రకాష్, కాళ్ల జయదేవ్, పత్రి తవిటయ్య, లోహిదాసు, నాగరాజు, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.


పురపరిపాలన శాఖ
పలాస - కాశీబుగ్గ పురపాలక సంఘం
షార్ట్ టెండర్ నోటీసు

రేఖా సం. 1432/2017/E1. 4th call GGMP (783), 2nd call DMF 791 తే. 23/12/2022దీ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం లో జి.జి.ఎమ్.పి నిధులతో మరియు డి.ఎమ్.ఎఫ్ నిధులతో చేపట్టు పనులకు ఇ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

పనుల సంఖ్య: 2 అంచనా విలువ సుమారు రూ. 37.00 లక్షలు

| | | |
|---|---|---|
| Bid Document Down load start Date & Time- | 23-12-2022 | 11.00 AM |
| Bid Document Down load End Date & Time- | 27-12-2022 | 03.00 PM |
| Bid Submission Closing Date &Time- | 27-12-2022 | 03.30 PM |
| Bid Document Open Date & Time- | 27-12-2022 | 04.30 PM |

మిగతా వివరములకు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును మరియు అంతర్జాలములో https://tender.apeprocurement.gov.in

సం/- టి. రాజగోపాలరావు,
కమీషనరు, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం

